



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :57 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ 30 ఆదివారం నవంబర్ 2025



## ఉచిత ఆరోగ్య శిబిరం పేరుతో
# ప్రజల ప్రాణాలతో చెలగాటం

- క్లినికల్ ట్రయల్స్ మాటున డబ్బు సంపాదన
-ఉచిత వైద్య సేవలు అందించే ఆసుపత్రులను నమ్మి ప్రాణాల పై తెచ్చుకోకూడదు

2

**ఇటీవల కాలంలో గ్రామీణ ప్రాంతాలు, పేద వర్గాల వారికి "ఉచిత ఆరోగ్య శిబిరం" పేరుతో వైద్య సేవలు అందించడం అనేది ఒక సాధారణ దృశ్యంగా మారింది. కానీ, ఈ సేవా కార్యక్రమాల మాటున కొందరు ప్రైవేటు ఆసుపత్రిల డాక్టర్లు, ఫార్మా కంపెనీల అండదండలతో సాగిస్తున్న చీకటి వ్యాపారం గురించిన కథ ఇది. వారి ధ్యేయం డబ్బు సంపాదించడమే తప్ప, ప్రజల ఆరోగ్యం కాదు. క్లినికల్ ట్రయల్స్ పై అక్షరవిజేత అందిస్తున్న ప్రత్యేక కథనం.**

అక్షరవిజేత, ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/ తెలంగాణ:

**ఆకర్షణీయమైన ఉచిత శిబిరాలు**

అందమైన బ్యానర్లు, పెద్ద పెద్ద ప్రకటనలతో, పేరున్న డాక్టర్ల బొమ్మలతో ఈ ఉచిత శిబిరాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. ముఖ్యంగా సుదూర ప్రాంతాలలో, వైద్య సదుపాయాలు తక్కువగా ఉన్న ఊళ్ళలో వీటిని నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాలకు వచ్చే ప్రజలకు కొన్ని సాధారణ పరీక్షలు, తక్కువ ఖర్చుతో కూడుకున్న మందులు ఇస్తారు. ఇదంతా వారి నమ్మకాన్ని గెలుచుకోవడానికి వేసిన తొలి అడుగు.

**క్లినికల్ ట్రయల్స్ ప్లాన్ - మాయ మాటలు**

ఈ శిబిరాలకు వచ్చిన రోగులలో, కొన్ని నిర్దిష్ట లక్షణాలు (ఉదాహరణకు, దీర్ఘకాలిక వ్యాధులు, కొద్దిపాటి గుండె జబ్బులు, మధుమేహం) ఉన్న వారిని గుర్తించి, ప్రైవేటు ఆసుపత్రికి పంపిస్తారు. అక్కడ డాక్టర్లు వారిని లొంగదీసుకునేందుకు ఈ విధంగా మాట్లాడతారు."మీ జబ్బు కొంచెం ముదిరింది. కానీ, మా దగ్గర కొత్త, అద్భుతమైన ఔషధం ఉంది. దీని ధర చాలా ఎక్కువ. కానీ, మీరు మా హాస్పిటల్‌కు మంచిపేరు తెస్తారు కాబట్టి, మీకు ఉచితంగా ఈ మందును ఇస్తాం. మీరు కేవలం కొన్ని రోజులు ఆసుపత్రిలో ఉండాలి, మేము చెప్పినట్లు చేయాలి."ఆధునిక వైద్యం, ఉచిత చికిత్స అనే మాటలకు ఆశపడి, పేద ప్రజలు వీరికి సులభంగా చిక్కుతారు. నిజానికి, ఈ "కొత్త ఔషధం" అనేది ఫార్మా కంపెనీలు తయారు చేసిన, ఇంకా పూర్తిస్థాయిలో అనుమతి పొందని క్లినికల్ ట్రయల్ ఔషధం (ప్రయోగ ఔషధం). రోగికి దాని వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి, లేదా అసలు అది పరీక్షించబడుతున్న ఔషధం అనే విషయాన్ని వారికి చెప్పరు.





## తీన్మార్ మల్లన్న బీసీ నినాదంపై
# అనుమానాలు
## - కేవలం రాజకీయ లబ్ధి కోసమేనా?

2

అక్షరవిజేత, ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్ /హైదరాబాద్:
తెలంగాణ రాజకీయాల్లో బీసీ నినాదం, రాజ్యాధికారం అంశంపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్) చేస్తున్న పోరాటం, ప్రకటనలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. ఆయన బీసీల కోసం పోరాడుతున్నప్పటికీ, కొందరు బీసీ నేతలు, వర్గాలు ఆయన నినాదాన్ని కేవలం రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారని విమర్శిస్తున్నారు. మల్లన్న ఇటీవల 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ'ని స్థాపించడం, దాని ఎజెండాను బీసీ రాజ్యాధికారం చుట్టూ తిప్పడం ఈ చర్చకు మరింత బలం చేకూర్చింది.

**మల్లన్న నినాదం - బీసీ వర్గాల స్పందన**

తీన్మార్ మల్లన్న తన ప్రసంగాల్లో, సభల్లో 'బీసీలే తెలంగాణకు ఓనర్లు' అని, జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు, అన్ని రంగాల్లో వాటా, ముఖ్యమంత్రి పీఠం దక్కాలని ఘాటుగా డిమాండ్ చేస్తున్నారు. దీనికి కొంతమంది బీసీలు మద్దతు ఇస్తున్నప్పటికీ, మరికొందరు ఆయనపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ దీక్షా దివస్

-సిద్దిపేటలో హరీష్ రావు బైక్ ర్యాలీ
-తెలంగాణ భవన్‌లో కెటిఆర్ నివాళి



2

హైదరాబాద్,నవంబర్29
రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. సిద్దిపేటలో అంబేడ్కర్ విగ్రహానికి హరీశ్‌రావు పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవరెడ్డి పాల్గొన్నారు.

# దీక్షా దివస్ అంటే స్వాతంత్ర్య దినోత్సవమే




2

తెలంగాణ వచ్చేదాకా దీక్ష విరమించని కెసిఆర్
భువనగిరి దీక్షా దివస్‌లో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి


# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

స్టోరేజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ
2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



2

# ఉచిత ఆరోగ్య శిబిరం పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం



**ధనమే ధ్యేయం**

ఈ ప్రైవేటు డాక్టర్లు మరియు ఆసుపత్రిల అంతిమ లక్ష్యం ఒకటే డబ్బు సంపాదించడం. ప్రతి రోగిని క్లినికల్ ట్రయల్స్‌కు వాడినందుకు, ఫార్మా కంపెనీల నుండి వీరికి భారీ మొత్తంలో డబ్బులు ముడతాయి.

ఒకవైపు, పేషెంట్‌కు ఉచిత చికిత్స ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటారు.

మరోవైపు, రోగులను తమ ప్రయోగాలకు వాడుకుంటూ, వారి జీవితాలను ప్రమాదంలోకి నెట్టి, ఫార్మా కంపెనీల నుంచి వేల కోట్ల రూపాయలు ఆర్జిస్తారు.రోగికి ఆ ఔషధం వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తినా, వాటిని కప్పిపుచ్చడానికి డాక్టర్లు ప్రయత్నిస్తారు. "ట్రీట్‌మెంట్ సరిగా పని చేయలేదు" అని చెబుతూ, తప్పంతా రోగి మీదకు నెట్టివేస్తారు. ప్రజల ప్రాణాల విలువ వీరి దృష్టిలో కేవలం ఒక ఆర్థిక లాభంగానే మారుతోంది.

**ప్రజల ప్రాణాలతో చెలగాటం**

ఇలా క్లినికల్ ట్రయల్స్‌లో ఉపయోగించబడిన వారికి భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొన్ని సందర్భాలలో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా వెలుగు చూశాయి. పేదరికం, నిరక్షరాస్యతను ఆసరాగా తీసుకుని, వారి నిస్సహాయతను పెట్టుబడిగా మార్చుకుంటున్న ఈ వ్యాపారం మానవత్వానికే పెద్ద మచ్చ.

ప్రభుత్వం దీనిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. క్లినికల్ ట్రయల్స్ పారదర్శకంగా జరగాలి. ప్రతి రోగికి ఔషధం వివరాలు, దాని వల్ల కలిగే నష్టాల గురించి స్పష్టంగా, వారి మాతృభాషలో వివరించాలి. లేదంటే, ఈ "ఉచిత ఆరోగ్య శిబిరాల" మాటున ప్రజల ప్రాణాలను బలితీసుకునే దారుణం కొనసాగుతూనే ఉంటుంది.

క్లినికల్ ట్రయల్స్‌లో జరిగిన దుర్వినియోగం గురించి భారతదేశంలో గతంలో వెలుగులోకి వచ్చిన, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన క్లినికల్ ట్రయల్స్ జరిగిన కేసు స్టడీ గురించి వివరంగా పరిశీలిస్తే క్లినికల్ ట్రయల్స్ దుర్వినియోగం ఉదంతం భారతదేశంలో 2000ల మధ్యకాలం నుండి 2010ల ప్రారంభం వరకు క్లినికల్ ట్రయల్స్‌లో జరిగిన దుర్వినియోగంపై అనేక ఆందోళనలు వ్యక్తమయ్యాయి. వీటిలో అత్యంత బాధాకరమైన ఉదంతాలు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నమోదయ్యాయి.

2008 – 2010 మధ్యకాలంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ మరియు ఇండోర్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు.ఈ ట్రయల్స్‌ను నిర్వహించిన సంస్థలు నిరక్షరాస్యులు, నిరుపేదలు, మరియు గిరిజన ప్రాంతాల ప్రజలను లక్ష్యంగా చేసుకున్నాయి. వీరు తమ హక్కుల గురించి, వైద్య ప్రయోగాల గురించి అవగాహన లేనివారు.ఆరోగ్య శిబిరాలు/నకిలీ కన్సెంట్ ద్వారా ప్రజలను ఉచిత ఆరోగ్య శిబిరాల ద్వారా లేదా ఆసుపత్రులలో ఉచిత చికిత్స ఇస్తామని నమ్మించి రిక్రూట్ చేసుకున్నారు.ట్రయల్స్‌లో పాల్గొనడానికి రోగి నుంచి సమ్మతి పత్రం తీసుకోవడం తప్పనిసరి. అయితే, డాక్టర్లు రోగులకు ఏ మాత్రం అర్థం కాని ఆంగ్లంలో లేదా వైద్య పరిభాషతో నిండిన పత్రాలపై వారి వేలిముద్రలు లేదా సంతకాలు తీసుకున్నారు. రోగికి వారు కేవలం పరీక్ష ఔషధానికి లోనవుతున్నారనే విషయాన్ని స్పష్టంగా చెప్పలేదు.ముఖ్యంగా క్షయ మానసిక ఆరోగ్య సమస్యలు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పేద రోగులపై ఈ ప్రయోగాలు జరిపారు.ఈ ట్రయల్స్‌లో పాల్గొన్న అనేక మంది రోగులు తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు గురయ్యారు. కొన్ని నివేదికల ప్రకారం, ఈ సమయంలో ఎంపీలో సుమారు 4,000 మంది రోగులు క్లినికల్ ట్రయల్స్‌లో పాల్గొనగా, దాదాపు 49 మందికి పైగా రోగులు మరణించినట్టు అంచనా. ఈ మరణాలు మరియు అనారోగ్యాలు ప్రయోగించిన ఔషధాల వల్లనే జరిగాయని ఆరోపణలు వచ్చాయి.

ఈ ఉదంతాలు మరియు దేశవ్యాప్తంగా వచ్చిన ఇతర ఫిర్యాదుల కారణంగా సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని ఈ క్లినికల్ ట్రయల్స్ దుర్వినియోగాన్ని తీవ్రంగా పరిగణించింది. ట్రయల్స్‌ను నియంత్రించడానికి, మానవ హక్కులను కాపాడటానికి కఠినమైన నిబంధనలను రూపొందించాలని ఆదేశించింది.2013 తర్వాత భారత ప్రభుత్వం డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం కింద క్లినికల్ ట్రయల్స్‌కు సంబంధించి మరింత పటిష్టమైన నియమ నిబంధనలను తీసుకొచ్చింది. ఇందులో ట్రయల్స్‌లో మరణించిన లేదా గాయపడిన రోగులకు నష్టపరిహారం తప్పనిసరి చేయబడింది.ట్రయల్స్‌ను నిర్వహించే ముందు వాటిని నైతికత పరంగా సమీక్షించేందుకు ఎథిక్స్ కమిటీల పాత్రను బలోపేతం చేశారు.డబ్బు సంపాదించడమే ధ్యేయంగా పనిచేసే కొందరు వ్యక్తులు, నియంత్రణ లేని వ్యవస్థను అడ్డుపెట్టుకుని, అమాయక ప్రజల జీవితాలను ఎంత ప్రమాదంలోకి నెట్టారో తెలియజేస్తుంది

# తీన్మార్ మల్లన్న బీసీ నినాదంపై అనుమానాలు

**అవకాశవాది చింతపండు నవీన్:**


బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ వంటి నేతలు మల్లన్నను 'అవకాశవాది'గా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండైన తర్వాత, తన వ్యక్తిగత ఎజెండాను నెరవేర్చుకోవడానికి బీసీ ఉద్యమ ముసుగు వేశారని వారు ఆరోపించారు.

మల్లన్న తన ప్రసంగాల్లో ఇతరులపై చేసే వ్యక్తిగత దూషణలు, హేళన బీసీలకే అప్రతిష్టను తెచ్చిపెడుతుందని కొందరు బీసీ నాయకులు విమర్శిస్తున్నారు. బీసీ రాజ్యాధికారం సాధించాలంటే కుల వర్గ విభేదాలు కాకుండా, సర్వకుల సమ్మేళనం అవసరమని వారు వాదిస్తున్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత, నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యలను పక్కనపెట్టి, ఇప్పుడు కేవలం బీసీ నినాదంపైనే దృష్టి పెట్టడం వెనుక రాజకీయ వ్యూహం ఉందని మునుపటి వైఖరిపై మరికొందరు ఆరోపిస్తున్నారు.

**కొత్త పార్టీ వెనుక రాజకీయం**

కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన తర్వాత మల్లన్న 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' ని



ప్రకటించారు. పార్టీ జెండాపై 'ఆత్మగౌరవం, అధికారం, వాటా' అనే నినాదాన్ని ముద్రించారు. రాబోయే నాలుగేళ్లలో బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి కావడం ఖాయమని మల్లన్న బహిరంగంగా ప్రకటిస్తున్నారు. ఇది ఆయన వ్యక్తిగత రాజకీయ ఆకాంక్షలను లక్ష్యం సీఎం పదవిగా ప్రతిబింబిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**బీసీలను ఏకం చేయడమే వ్యూహమా?**

బీసీల్లోని అన్ని కులాలను ఏకం చేసి, వారిని ఒక రాజకీయ శక్తిగా మార్చడం ద్వారా, తన లక్ష్యాన్ని చేరుకోవాలని మల్లన్న ప్రయత్నిస్తున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అయితే, బీసీ సమాజంలోని అంతర్గత విభేదాలు, పలు కుల సంఘాల విమర్శలు ఈ ఏకీకరణకు ఆటంకంగా మారే అవకాశం ఉంది.తీన్మార్ మల్లన్న బీసీల హక్కుల కోసం పోరాడుతున్న మాట నిజమే అయినప్పటికీ, ఆయన పోరాటంలో వ్యక్తిగత రాజకీయ లబ్ధి కోణం ఉందనే అనుమానాలు బలంగా ఉన్నాయి. అందుకే బీసీ వర్గంలో కొంతమంది ఆయనను నిజమైన నాయకుడిగా నమ్ముతుంటే, మరికొందరు మాత్రం 'అవకాశం కోసం బీసీ ఉద్యమ ముసుగు వేసుకున్నాడు' అని భావిస్తున్నారు. మల్లన్న స్థాపించిన కొత్త పార్టీ భవిష్యత్తు, బీసీ రాజకీయాలపై దాని ప్రభావం ఎలా ఉండబోతుందో కాలమే నిర్ణయించాలి.

# రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ దీక్షా దివస్

హైదరాబాద్‌లోనూ దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ భవన్‌కు భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరం మాట్లాడుతూ.. కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ప్రాణత్యాగానికి కూడా సిద్ధపడ్డారని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, చంద్రావతి పాల్గొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. దీక్షా దివస్ సందర్భంగా సంగారెడ్డిలో అమరవీరులకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, రాష్ట్ర నాయకులు దేవీప్రసాద్ ఇతర బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు.

# దీక్షా దివస్ అంటే స్వాతంత్ర్య దినోత్సవమే

యాదాద్రి భువనగిరి,నవంబరు29 : కేసీఆర్ నా శవయాత్ర.. తెలంగాణ జైత్ర యాత్ర ఒకేసారి జరగాలి అన్నారని.. అప్పటిదాకా దీక్ష విరమించేది లేదని పట్టుబట్టారని అంటూ ఆనాటి ఘటనలను మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి గుర్తు చేశారు. ఆనాటి ఆంధ్రా పోలీస్‌లు, నాయకులు ఎన్నో జిమ్మిక్కులు చేశారని.. అయినా అన్నింటిని ఛేదించి తెలంగాణ సాధించామన్నారు.భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్షా దివస్ వేడుకల్లో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రరెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవంబర్ 29 దీక్ష దివస్ మనందరికీ స్వాతంత్ర్యం తెచ్చిన రోజు అని తెలిపారు. దేశానికి ఆగస్టు 15 ఎలాగో, మనకు నవంబర్ 29 అలాగేనన్నారు. కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి, మొక్కవోని పట్టుదలతో దీక్ష చేసి, ఢిల్లీ మెడలు వంచిన రోజనరి పేర్కొన్నారు. కేసీఆర్ దీక్ష చేసిన 11 రోజులు ఒక్కోక్షణం ఒక్కో భయంతో గడిపామని.. తమ నేతకు ఏమైనా అయితే తెలంగాణ ఎటు పోతుందో అని కన్నీరు పెట్టామన్నారు. కే హైదరాబాద్ లేకుండా తెలంగాణ అన్నారని.. అప్పుడు కేసీఆర్ గుండె లేని మనిషి వున్నా లేనట్లే హైదరాబాద్‌తో కూడిన తెలంగాణనే కావాలని పట్టుబట్టారన్నారు. ఢిల్లీ గడగడ లాడిపోయిందని.. తెలంగాణ బెబ్బులిలా నిలబడి బరిగీసి కొట్లాడింది.. లక్ష్యం ముద్దడినం అంటూ గుర్తు చేశారు. కేసీఆర్ అంటే తెలంగాణ తెచ్చిన ముఖ్యమంత్రి.. తెలంగాణ కోసం చావు అంచుల దాకా, పేగులు తెగే దాకా కొట్లాడిన ఉక్కు మనిషి కేసీఆర్ అన్నారు. అలాంటి కేసీఆర్‌పై ఇప్పుడు కాంగ్రెస్ దొంగలు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని.. తస్మాత్ కొడుకుల్లారా.. కేసీఆర్‌పై నోరు జారితే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. కేసీఆర్ తెలంగాణ సమాజానికి దేవుడని.. అందరి గుండెల్లో గూడు కట్టుకున్న మహానేత మా కేసీఆర్ అన్నారు. కేసీఆర్ సైనికులుగా మేమంతా తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి పని చేశామని.. ఇప్పుడు వస్తున్న 24 గంటల కరంట్, మంచి నీళ్లు, పాడి పంటలు, తెలంగాణ ఆదాయం అన్ని అన్ని కేసీఆర్ సాధించినవేనన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ వాళ్లు అనుభవిస్తున్న పదవులు అన్ని కేసీఆర్ తెచ్చినవేనని.. కేసీఆర్‌పై కుట్రలు చేయని పార్టీ లేదని.. ఎప్పుడు పిల్లి శాపనార్థాలు పెడతారని విమర్శించారు. ఇప్పుడు కూడా కేసీఆర్ ఆరోగ్యం బాగాలేదని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని.. కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయమన్నారు. తెలంగాణ అభివృద్ధి జరిగిగేది ఒక్క కేసీఆర్‌తోనే సాధ్యమని.. తెలంగాణ వాదులపై తుపాకీ ఎక్కుపెట్టిన దుర్మాగుడు రేవంత్.. ఆయన పాలనే ఇప్పుడు నడుస్తుండడం దౌర్భాగ్యమన్నారు. తెలంగాణలో లాఠీ, లూఠీ పాలన నడుస్తుందని.. తెలంగాణ కాంగ్రెస్ విముక్త రాష్ట్రంగా అయ్యేంత వరకు పోరాటం చేద్దామంటూ జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# ఒకే కుటుంబంలో తీరని విషాదం

## -అంతుచిక్కని వ్యాధితో ముగ్గురు బాలల మృతి
## -ఘటనతో అప్రమత్తం అయిన అధికార యంత్రాంగం
## -గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటుచేసి పర్యవేక్షణ

లక్నో,నవంబర్29

ఉత్తరప్రదేశ్ లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. తీవ్ర జ్వరంతో బాధ పడుతూ గంటల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృత్యువాత పడ్డారు. ఈ ఘటన ఆ రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపింది. విషయం తెలిసిన వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. నెబువా నౌరంగియా బ్లాక్‌లోని గులార్హియా తోలా గ్రామంలో వరుసగా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. వారి మృతికి కారణాలు తెలియరాలేదు. పింటు గౌర్ అనే వ్యక్తి కుమార్తె మంజు(7) వారం క్రితం అనారోగ్యానికి గురైంది. స్థానిక వైద్యుడి వద్ద చికిత్స అందించినప్పటికీ బాలిక కోలుకోలేదు. ఈ క్రమంలో మరో ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. ఆ తర్వాత కొన్ని గంటలకే గౌర్‌కు చెందిన చిన్న కుమార్తె ఖుషి (3), కుమారుడు కృష్ణ (5) కూడా జ్వరంతో మృతి చెందారు. ముగ్గురు చిన్నారుల మృతి నేపథ్యంలో వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. వీరి మృతికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి.. గ్రామంలోని మిగిలిన పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. దర్యాప్తు అనంతరం పిల్లల మృతికి గల కారణాలు వెలువడతాయన్నారు. ఆరోగ్యశాఖ బృందం ఇప్పటివరకు గ్రామంలో 57 మంది పిల్లలకు మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహించినట్లు ఓ అధికారి తెలిపారు. అవసరమైన వారికి మందులు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి గల కారణాలను. నీటి నమూనాలను పరిశీలిస్తున్నారు. అలాగే ఆహార పదార్థాలపైనా ఆరా తీస్తున్నారు.

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

హైదరాబాద్,నవంబరు29

గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు.

2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమీకి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్ చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. 2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు.. 2020– 2021 నుంచి 5.44 గ్రోత్, 2024– 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడించారు. 2025 నుంచి 34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 8.50 గ్రోత్ ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం.. తెలంగాణలో 2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది.. వాడే విద్యుత్తులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలి.. ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు.. పదేళ్ల క్రితం ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేది.. అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ స్టోరేజ్ ప్లానింగ్ లేదు.. గ్రీన్ పవర్ ఎనర్జీ స్టోరేజ్‌కి తెలంగాణ అనుకూలం.. పదేళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.. కానీ ఏపీ మొదలుపెట్టింది.. తెలంగాణలో మాత్రం ఆ ప్రయత్నమే లేదు.. థర్మల్ పవర్ కంటే.. గ్రీన్ ఎనర్జీ వస్తుంది.. కానీ తెలంగాణ అందుకోలేక పోయింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిలైట్ లాంటి వాళ్ళను నివేదిక ఇవ్వండి అని అడిగాం.. ఒక్కరోజు బ్లాక్ ఔట్ అయితే 1500 నుండి 2000 కోట్లు నష్టపోతం.. అని వెల్లడించారు.

# కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**-రెండు కార్లు ఢీకొని ఐదుగురు మృత్యువాత-ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి**

**-మంత్రాలయం దర్శనం కోసం వస్తుండగా ఘటన-మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు**

కర్నూలు,నవంబర్29(

కర్నూలు జిల్లా పరిధిలో శనివారం ఉదయం రెండు రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఓ ప్రమాదంలో రెండు కార్లు ఢీకొని ఐదుగురు కర్నాకట వాసులు దుర్మరణం చెందారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కొటేకల్ గ్రామం వద్ద ఈ ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.. రెండు కార్లు ఢీకొన్న ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోనికి తరలించారు. కర్ణాటక నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దర్శనం కోసం మంత్రాలయం వెళ్తుండగా.. కోటేకల్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరిని కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్కహోసల్లి గ్రామానికి చెందిన.. వెంకటేశప్ప(60), ఆయన కూతురు మీనాక్షి(32), అల్లుడు సతీశ్(36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్‌లుగా తేల్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బెంగళూరు నుంచి మంత్రాలయం వెళ్తున్న కర్ణాటక బస్సు పత్తికొండ పరిధిలోని తుగ్గలి, రాతన గ్రామాల మధ్య బోల్తాపడింది. ఆ సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వారిలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

విజేత

30 ఆదివారం నవంబర్ 2025

# అవినీతికి పాల్పడుతున్న సబ్ రిజిస్టర్ పై ఏసీబీకి ఫిర్యాదు చేసిన హైకోర్టు న్యాయవాది.

**ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అవినీతి దందా.-గతంలో కూడా అనేక ఫిర్యాదులు ఉన్న ఆమెపై చర్యలు శూన్యం.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
ప్రభుత్వ ఆదాయమును గండి కొడుతూ గత కొంత కాలంగా అవినీతి అక్రమాలకు పాలుపడుతున్న ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ డి.సోనీ పై తగు విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఓ హై కోర్టు న్యాయవాది రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యలయములో డి.సోనీ సినీయర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ గా చలామణి అవుతూ కోట్లాది రూపాయల అవినీతి అక్రమాలకు పాలుపడుతున్నారు. ఈ విషయములో పలు మార్లు సంబందిత పై అధికారులకు పిర్యాదులు చేసిన చర్యలు తీసుకోవడం లేదు. ఇలా గతంలో కూడ అనేకమార్లు ఆమెపై రాష్ట్ర స్టాంపు డ్యూటీ కమిషనర్ కి, అవినీతి నిరోధక శాఖ, జిల్లా కలెక్టర్, జిల్లా రిజిస్ట్రార్లకు ఫిర్యాదులు చేశారు. గతంలో 2024 సంవత్సరంలో అక్టోబర్ లో నకిలీ ఎల్ఆర్ఎస్ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసినట్లు ఫిర్యాదు చేయడం జరిగినది. ఇబ్రాహీంపట్నం మండలం మంగళ్ పల్లి సర్వే నెం.లో 367 గల భూ యాజమనికి తెలియకుండా మరో వ్యక్తి కి రిజిస్ట్రేషన్ చేయడంతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుతో కేసు నమోదు చేయడం జరిగినది. ఈ విషయంలో తన పై అధికారి డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఎస్.డి. టింకుల్ జాన్ సహకారముతో భారీ అక్రమాలకు పాలుపడుతున్నారు. ఇప్పటివరకు ఇన్చార్జి సబ్ రిజిస్టర్ గా 8 చోట్ల విధులు నిర్వహించింది ప్రతిచోట అవినీతికి పాల్పడడంతో సదరు వ్యక్తులు పిర్యాదు చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి దందా చేయడం కోసం కొంతమంది ప్రైవేట్ వ్యక్తులను నియమించుకున్నది ప్రతి ఫైలుకు ఒక రేటు ఫిక్స్ గా ఉంటుంది అనుమతులు లేకుండా నేరుగా అక్రమ లేఔట్లలో రిజిస్ట్రేషన్ లు చేశారు. ఈ విషయంపై గత సంవత్సరం అక్టోబర్ లో రాష్ట్ర రిజిస్టర్ ఉన్నతాధికారులకు రాష్ట్ర రియల్ ఎస్టేట్ సంఘం ఫిర్యాదు చేశారు. బొంగులూరు, ఆదిభట్ల, మంగళపల్లి పటేల్ గూడ ప్రాంతాలలో బహుళ అంతస్తులు ఉన్న బిల్డింగులకు సైతం రెండంతస్తుల భవనంగా చూపిస్తూ స్టాంప్ డ్యూటీ, రెవిన్యూ మున్సిపల్ శాఖ ఆదాయాన్ని గండి కొడుతూ ప్రభుత్వానికి రావలసిన నిధులను పక్కదారి మళ్లించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీవో 58, 59 రద్దు చేయడం జరిగింది. ఈ క్రమంలోని అక్రమ లేఔట్ లో ఎల్.ఆర్.ఎస్ ఉన్న వాటినే రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అందుకు భిన్నంగా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ ప్లాటుకు లక్షల రూపాయలు తీసుకొని, చట్ట వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్ చేయడంతో స్థానికంగా కొంతమంది ఫిర్యాదు చేశారని, దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ ఎత్తున గండిపడింది. ఇబ్రహీంపట్నం మండలం కొంగరకలన్ లో సర్వే నెంబర్ 31/పార్ట్, 32/పార్ట్, 33, 35, 36, 37, 38, 39/పార్ట్ భూమిలో గల 11 ఎకరాల 34 గుంటలలో దండు ప్రభు, దండు భూపాల్ గౌడ్, దండు గోపమ్మ, రైతుల పట్టా భూమి కాగా, అందులో రెండు ఎకరాల భూమిని నగరానికి చెందిన కాకి



గంగాధర్ గౌడ్ కు జిపిఏ చేయగా, మొత్తం భూమి 11 ఎకరాల 34 గంటలకు, హెచ్ఎండిఏ అనుమతి తెచ్చి, కార్తికేయ ప్రాజెక్టు పేరుతో లేఔట్ చేసి 42 ప్లాట్లను నేరుగా విక్రయించాడు. అటు ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతూ ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ డి.సోనితో కుమ్మక్కై కొనుగోలుదారుకు అమ్మడం, రైతులు భూమి మొత్తం రిజిస్ట్రేషన్ చేయలేదు కాబట్టి, న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తే, 42 మంది ప్లాట్ల కొనుగోలుదారులు రోడ్డున పడే అవకాశం ఉంది, కొనుగోలుదారులకు తగు న్యాయం చేయాలని, అలాగే కాకి గంగాధర్ పై, సబ్ రిజిస్టర్ డి.సోనీ పై, డిఐజి ఎస్.డి టింకుల్ జాన్ ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఐజి రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ, తెలంగాణ రాష్ట్ర కమిషనర్ కి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి) కి, తెలంగాణ రాష్ట అవినీతి నిరోధక శాఖ హైదరాబాద్ కి, జిల్లా కలెక్టర్ రంగారెడ్డి జిల్లాకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఇప్పటివరకు ఆమెపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో స్థానిక ప్రజలు ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా భక్తిరత్న రామకోటి పుట్టినరోజు వేడుకలు

- పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం
- భక్తిరత్న రామకోటి రామరాజును సన్మానించిన ప్రముఖులు
- గజ్వేల్ ఏసిపి నర్సింలు- మాజీ ఎంఎంప నర్సారెడ్డి
- లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ - గజ్వేల్, ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం



అక్షర విజేత గజ్వేల్ :
రామ నామమే ప్రాణమని తను వ్రాస్తూ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను నుండి లక్షల మంది భక్తులచే రామకోటి వ్రాయిస్తూ భద్రాచల దేవస్థానం అపర రామదాసుగా కీర్తించి ఘనంగా సన్మానించిన అపర రామభక్తుడు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు పుట్టినరోజు సందర్భంగా శనివారం నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో పలు సామాజిక ధార్మిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్బంగా గజ్వేల్ ఏసీపి నర్సింలు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించిన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి నిత్యం రాముని సేవలో తరిస్తూ, అందరిని ఆధ్యాత్మికం వైపు తీసుకెళ్లడం రామకోటి రామరాజు కృషి అమోఘం అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని,ఆకాంక్షంచారు.గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి రామకోటి రామరాజు ఇంటి వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ గత 30 సంవత్సరాలనుండి చేస్తున్న ఆధ్యాత్మిక కృషి పట్టుదల అభినందనీయం అన్నారు. భగవంతుని సేవే మహా భాగ్యంగా భావించి చేస్తున్న రామకోటి రామరాజు సేవా మాటలో చెప్పలేనిది అన్నారు.లయన్స్ క్లబ్ అఫ్ స్నేహ ఆధ్వర్యంలో రామకోటి రామరాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం అరటి పండ్లు, బ్రెడ్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు.లయన్స్ క్లబ్ వాళ్ళు మాట్లాడుతూ ప్రతి వ్యక్తిని ఆధ్యాత్మికం వైపు నడిపిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.రామకోటి రామరాజు భగవంతుని చిత్రాలు వేయడం అందవేసిన చేయి అన్నారు.గజ్వేల్, ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘంవారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రామకోటి రామరాజు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.రామకోటి రామరాజుకు జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్బంగా సంఘం వారు మాట్లాడుతూ చదువు రాణి వారితో సైతం రామ నామాన్ని కోట్లాది సంఖ్యలో లిఖింపజేయడం భద్రాచలం దేవస్థానం నుండి భక్తులకు ముత్యాల తలంబ్రాలు ఉచిత పంపిణి చేయడం రామకోటి రామరాజు నిర్వీరామ రామభక్తి అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ స్నేహ సభ్యులు, పద్మశాలి సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సామాజిక సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జి మాధవి దేవికి ఘన స్వాగతం పలికిన అధికారగణం

అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా కేంద్రానికి అధికారిక కార్యక్రమాలలో పాల్గొనే నిమిత్తం శనివారం ప్రభుత్వ అతిథి గృహానికి చేసుకున్న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి కి జిల్లా అధికార యంత్రాంగం ఘన స్వాగతం పలికింది.జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. వి. ఎన్ భారత లక్ష్మీ, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి,పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు మంతెని రాజేందర్ రెడ్డి, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మామిళ్ల సాయరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాణిక్ రాజు లు పూల మొక్కలు అందించి ఘన స్వాగతం పలికారు.జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి జిల్లా వివరాలు అమలు అవుతున్న ప్రగతిపతకాలు, వర్షాకాల నేపథ్యంలో రైతులు సాగు చేసిన పంటపరిస్థితులను జస్టిస్ మాధవి దేవికి వివరించారు.జాతీయ న్యాయసేవ ప్రాధికార సంస్థ నాల్సా నిర్వహించే కార్యక్రమాలకు చేదోడుగా నిలుస్తున్నామని ఆయన తెలిపారు.పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రతి జాతీయ లోక్



అదాలత్ కు జిల్లా పోలీస్ శాఖ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నట్లు జస్టిస్ మాధవి దేవికి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ ఆలోచనధార నుండి వెలువడి నవంబర్ 16 న జిల్లా వ్యాప్తంగా నిర్వాహించిన స్పెషల్ లోక్ అదాలత్ విజయవంతం చేయడంలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థతో కలిసి నడిచినట్లు వివరించారు.న్యాయం కోసం పరితపించే, అభ్యర్థించే ప్రతి పౌరునికి న్యాయసేవలు అందించడంలో జిల్లా పరిపాలన, పోలీస్ శాఖలు, జ్యూడిషియారీ ఉమ్మడిగా ఉండి విధులు



నిర్వహిస్తేనే అనుకున్న చట్ట ప్రయోజనాలు ప్రజల దరికి త్వరితిగతిన చేరుతాయని జస్టిస్ మాధవి దేవి అన్నారు.అధికారిక వ్యవస్థల లక్ష్యం రాజ్యాంగ ఫలాలు ప్రజలపరం చేయడమేనని ఆమె అన్నారు. ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకున్న జస్టిస్ మాధవి దేవికి పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం ఆమె న్యాయధికారులు, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్,బార్ ప్రతినిధలతో విడివడిగా సమావేశం అయ్యారు.



# శబరిమల పాదయాత్రగా వెళ్లి వచ్చిన స్వాములకు ఘన సన్మానం.

**-1200 కిలోమీటర్లు, 36 రోజులు పాదయాత్ర.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కేంద్రంలోని శ్రీహరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి ఆలయం నుంచి కేరళ రాష్ట్రంలోని శబరిమల వరకు పాదయాత్రగా వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శించుకొని దిగ్విజయంగా వచ్చిన స్వాములకు రాయపోల్ ప్రధాన గురుస్వామి గంగాదేవి పెద్దమ్మ తల్లి సన్నిధానం ఇదులకంటి గోపాల కృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో ముకునూర్ గ్రామానికి చెందిన శీలోజు రాము గురుస్వామి, నేర్రపల్లి గ్రామానికి చెందిన రాజు గురుస్వామి, తాళ్లపల్లిగూడ గ్రామానికి చెందిన రంగోలి అరుణ్ కుమార్ (బన్నీ), రాయపోల్ గ్రామం గంగాదేవి పెద్దమ్మ తల్లి సన్నిధానానికి చెందిన మాదాసు రాకేష్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేర్రపల్లి సన్నిధానం, ముకునూర్ సన్నిధానం, తాళ్లపల్లి గూడ సన్నిధానం, రాయపోల్ గంగాదేవి పెద్దమ్మ తల్లి సన్నిధానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామానికి సేవచేయడానికి సిద్ధంగా ఉన్నాను

**-బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కొండ బాలకృష్ణ**

అక్షర విజేత గజ్వేల్ :
గ్రామానికి సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన యువ నాయకుడు కొండ బాలకృష్ణ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేబర్తి గ్రామానికి సర్పంచ్



ఎన్నికల్లో ఎస్సీ జనరల్ రిజర్వేషన్ రావడం సంతోషంగా ఉందని,గ్రామానికి సేవ చేయడానికి నాకు ప్రజలు అవకాశం కల్పిస్తారని భావిస్తూ,గ్రామ సర్పంచ్ గా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని,గ్రామ ప్రజల ఆశీర్వాదంతో శనివారం నాడు సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు.గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతూ అందరితో కలిసి,గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తెచ్చే విధంగా సాయశక్తుల కృషి చేస్తానని అందరూ నాపై దయవుంచి నాకు గ్రామ ప్రజలు,పెద్దలు,యువత అందరూ మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపియ్యలని కోరారు

# డిసెంబర్ 1న డీసీసీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకార కార్యక్రమం

**- డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి**



అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :
అందరి ఆశీస్సులతో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైనట్లు నగేష్ రెడ్డి తెలిపారు. శనివారం అయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగేష్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 1న నగరంలోని లక్ష్మి కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ఏఐసిసి, పీసీసీ,నిజామాబాద్ ఎమ్మెల్యేలు, నాయకులకు,కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు.ప్రమాణ స్వీకారానికి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, సుదర్శన్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యే లు హాజరవుతారని అన్నారు. జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నాయకులు జావిధ్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా అధ్యక్షుడు, నగర అధ్యక్షుడికి జావేద్ అక్రం సన్మానం**

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బొబ్బిలి రామకృష్ణలు నియామకం కావడంతో మైనార్టీ సీనియర్ లీడర్, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ జావేద్ అక్రం సన్మానించారు.



# కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరానికి నీళ్ళు ఇవ్వలేదు

## -తెలంగాణ జాగృతి రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షుడు నవీన్ రెడ్డి

అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి : కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదని కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు ముమ్మాటికీ నిజమని తెలంగాణ జాగృతి రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షుడు నవీన్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని, తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2021 ఏప్రిల్ 22న కొండపోచమ్మ సాగర్ నుంచి హల్దీ వాగు ద్వారా నిజాం సాగర్ కు గోదావరి నీళ్లు చేరాయని, అవి కేవలం ఆ సంవత్సరం యాసంగి సీజన్ పంటలను కాపాడేందుకు మాత్రమే ఆ నీటిని ఉపయోగించారన్నారు. ఆ తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నిజాం సాగర్ కు నీటిని తరలించాల్సిన అవసరం రాలేదన్నారు. 2023 జూలైలో ఎస్ఆర్ఎస్ పీ పునరుజ్జీవం ప్రాజెక్టు ద్వారా 2.50 టీఎంసీల నీటిని ఎస్ఆర్ఎస్పీలోకి ఎత్తిపోశారన్నారు. ఆ తర్వాత ఎగువ నుంచి వరద రావడంతో ఎత్తిపోసిన నీళ్లతో పాటు వరద నీళ్లు స్పెల్ వే గేట్ల ద్వారా గోదావరిలోకి.. ఎల్లంపల్లి,సుందిళ్ల, అన్నారం,మేడిగడ్డ బ్యారేజీలను దాటుకొని బంగాళాఖాతంలోకి చేరాయన్నారు. ప్రశాంత్ రెడ్డి మాటలు ఎలా నిజమవుతాయని ప్రశ్నించారు. ఎస్ఆర్ఎస్పీ పునరుజ్జీవం ప్రాజెక్టు ఇరిగేషన్ చరిత్రలోనే అత్యంత అవినీతి మయమైందన్నారు. రూ.1067 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు.. నాలుగేళ్లలోనే రూ.2 వేల కోట్లకు ఎలా చేరిందని ప్రశ్నించారు. తెలంగాణ జాగృతి నాయకుల అవంతి మాట్లాడుతూ ప్రశాంత్ రెడ్డి నువ్వు రెండుసార్లు ఎలక్షన్లు గెలవడానికి కవిత కారణం కాదా అని ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లాకు పది సంవత్సరాలు మంత్రిగా ఉండి నువ్వేం చేసావో చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత మాట్లాడింది ముమ్మాటికి నిజమని చెప్పారు.ఈ కార్యక్రమంలో సుదం రవిచందర్ శ్రీనివాస్ గౌడ్,



విజయలక్ష్మి, శేఖర్, రాజు, గరురాజు, మీసాల శంకర్, ఎండల ప్రసాద్, శ్రీనివాస్ గౌడ్, దొంత ప్రవీణ్ కుమార్, సాయి కృష్ణ, శోభ, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి

### .ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యులు మైస రాములు-ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు బాకీ స్వామి

అక్షర విజేత గజ్వేల్:

గజ్వేల్ లో స్థానిక సంస్థలను ఎన్నికలను పురస్కరించుకొని పత్రికా విలేకరులతో శనివారం రోజు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యులు మైస రాములు మాదిగ మా తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి ముదిరాజ్ సంఘం నాయకులు బాకీ స్వామి మాట్లాడుతూ త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎలక్షన్లలో గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలు, సమస్యల సాధన పరిష్కార దిశగా ఊరికి ఊరేసే వాడుకొ కుండా, ఊరికి ఊపిరి పోసేవాడిని ఎన్నుకోవాలి. చదువుకున్నవాడిని సామాజిక పరిజ్ఞానం ఉన్నవాడిని లోకజ్ఞానం అవగాహన ఉన్న యువకులను సర్పంచ్ గా ఎన్నుకోవాలి. గ్రామాలలో సర్పంచ్ గా అభ్యర్థిని ఊరికి నిబంధనతో, నియతిగా, నిజాయితీగా ఉన్న అభ్యర్థిని గెలిపించుకోవాలి అంతేగాని పార్టీలు పెట్టిన అభ్యర్థిని ఎన్నుకోవడం గ్రామానికి మంచిది కాదు.ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం గ్రామ సర్పంచ్ అభ్యర్థులను ఎన్నుకోవాలి. తప్ప పార్టీల రంగులను పులిమి గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజల్లో తగాదాలు నెలకొల్పి పార్టీలు పబ్బం గడుపుకోరాదని అన్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనలు ప్రకారమే సర్పంచి ఎలక్షన్లు జరగాలి తప్ప వివిధ రాజకీయ పార్టీల జెండాలు కండువాలతో ప్రచారాలు నిర్వహించకుండా ఎన్నికల కమిషనర్ కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్రస్థాయిలో



ఉన్నటువంటి పార్టీలు వారి వారి పార్టీ ప్రయోజనాలను పక్కనపెట్టి గ్రామ ప్రయోజనాలే కీలకమంటూ విశాల దృక్పథంతోనే ఎన్నికలను నిర్వహించేల యంత్రాంగానికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడిగా తలకొక్కుల ప్రేమ్ కుమార్

అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలి యువజన సంఘం అధ్యక్షునిగా తలకొక్కుల ప్రేమ్ కుమార్ ఉపాధ్యక్షుడిగా షేర్ల నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా హనుమండ్ల నాగరాజు నేత, కోశాధికారిగా గుండు మల్లేశం సహాయ కార్యదర్శిగా రాచకొండ సాయి మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ పద్మశాలీల ఐకమత్యానికి బలోపేతానికి,అనేక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ

పద్మశాలిల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. మాపై నమ్మకం ఉంచి ముచ్చటగా మూడోసారి ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.మమ్ములను ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనాలు తెలియజేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు బొల్లిబత్తుల దేవదాస్ పద్మశాలి సంఘం కార్యవర్గ విస్తరణ లో భాగంగా సుమారు 25 మందిని కార్యవర్గంలోకి తీసుకోవడం జరిగింది. ముఖ్య సలహాదారులుగా స్వర్గం చంద్రం, వల్లం దాస్ సత్యనారాయణ ఎనగందుల రామచంద్రం, తలకొక్కుల మధుసూదన్,

గాడిపల్లి బలరాం, దేవసాని వాసుదేవ్, పెండెం వెంకటేశం

సి ,టీవీ ఛానల్

గుల్లపల్లి కుమార్ మెరుగు శ్రీనివాస్

కార్య వర్గ సభ్యులుగా స్వర్గం రాములు రిటైర్డ్ టీచర్, పెద్దూరి దక్షిణామూర్తి తుమ్మ దాసు

సబ్బని చంద్రమౌళి దేవసాని రవి

మాదాసు కృష్ణ తోపాటు 15 మంది కార్యవర్గ సభ్యుని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బోల్లి బత్తుల దేవదాస్ ప్రధాన



కార్యదర్శి గాడి పెల్లి ఎల్లంరాజు కోశాధికారి దేవసాని హనుమందాస్ సహాయ కార్యదర్శి పాసి కంటి శ్రీనివాస్,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు దేవులపల్లి రాజారామ్ దొంతుల ప్రభాకర్, స్వర్గం రాజేశం, శ్రీనివాస్ టీచర్,బత్తిని నరేష్ ,పెండెం వెంకటేశం, పెండె%శీ% కృష్ణ ,ఎడెల్లి విష్ణు,సిలివేరి వెంకటేష్,దొంతుల ఆనంద్,బొడ్డు రమేష్,నల్ల శివకుమార్,శ్రీనివాస్ రిటైర్డ్ టీచర్, పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# చిగురుమామిడి మండల జీపీవోల నూతన కమిటీ ఏకగ్రీవం

అక్షర విజేత:చిగురుమామిడి:

చిగురుమామిడి మండలంలోని గ్రామ పాలన ఆఫీసర్ల (జీపీవో) సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు నూతన కమిటీ సభ్యులను ప్రకటించారు.నూతన కార్యవర్గాన్ని ప్రకటించే ముందు, చిగురుమామిడి తహసీల్దార్ ముద్దసాని రమేష్‌ను సంఘం గౌరవ అధ్యక్షుడిగా, నాయబ్ తహసీల్దార్ తాడ స్వరూపారాణిని గౌరవ సలహాదారుగా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా నియమించారు.అనంతరం జీపీవో సంఘం ముఖ్య కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిలో అధ్యక్షులుగా వూరుగొండ రమేష్ రెడ్డి (చిగురుమామిడి జీపీవో),వ్యవస్థాపక అధ్యక్షులు కొలిపాక బాలయ్య (ఇందుర్తి జీపీవో),ఉపాధ్యక్షులు జీల భూమయ్య (రేకొండ జీపీవో),జనరల్ సెక్రటరీ గోదారి అనిత (సుందరగిరి జీపీవో),ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం అంజయ్య(లంబాడిపల్లి జీపీవో),కోశాధికారి తాటిపల్లి రాములు (బొమ్మనపల్లి జీపీవో) ఎన్నిక కాగా కార్యవర్గ సభ్యులుగా వరుకోలు శ్రీనివాస్ (నవాబుపేట), పొందుర్తి శ్రీనివాస్ (ఇందుర్తి), తేల్ల బాలరాజు (ముదిమాణిక్యం), ఏనుగు రాజాబాబు (బొమ్మనపల్లి), శ్రీ మహమ్మద్ రఫీ (సుందరగిరి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ అభినందించారు. జీపీవోల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడానికి నూతన కమిటీ చురుకుగా పనిచేయాలని వారు ఆకాంక్షించారు



# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు తప్పవు .

## -.ఎస్సై రమేష్ కుమార్

అక్షర విజేత ఎర్రుపాలెం:




గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో సామాజిక మాధ్యమాల్లో ఇతరుల మనోభావాలు నోచ్చుకునే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎర్రుపాలెం ఎస్ఐ ఎం రమేష్ కుమార్ శనివారం ఓ ప్రకటనలు తెలిపారు. కొందరు కావాలని రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడుతున్నారని, అలాంటి వాటిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని,రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరు సద్వినియోగించు కునేలా సహకరించాలని సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు రెచ్చగొట్టే పోస్టులు ఇతర వ్యక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఎవరు ప్రవర్తించరాదనీ చట్టాన్ని అతిక్రమిస్తే అట్టివారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని అభ్యర్థులు తప్పక పాటించాలి..

## -తహసిల్దార్ మన్నే ఉషా శారద

అక్షర విజేత ఎర్రుపాలెం:



గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సర్పంచ్, వార్డ్ సభ్యుల స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు తగిన నామ దృవీకరణ పత్రాలతో మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని,స్థానిక ఎర్రుపాలెం తాసిల్దార్ మన్నే ఉషా శారద శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇట్టి దరఖాస్తులు తహసిల్దార్ కార్యాలయంలో సంప్రదిస్తే వెంటనే సర్టిఫికెట్స్ జారీ చేయబడినని ఆమె తెలిపారు. అదేవిధంగా ఏమైనా సాంకేతిక కారణాలతో సర్టిఫికెట్లు జారీ చేయడంలో ఆలస్యం జరిగిన యడల నామినేషన్ పత్రంలోని మూడో భాగంలో కులదృవీకరణకు సంబంధించిన తాసిల్దార్ తో దృవీకరణ చేసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమాలకి లోబడి నిబంధనలకు మేరకు అభ్యర్థులు ప్రచార ర్యాలీలు నిర్వహించుకోవాలంటే ముందస్తు అనుమతులు లేకుండా మీటింగ్లు, రాజకీయ ప్రదర్శనలు నిర్వహించరాదని తెలిపారు . ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రూ. 50 వేలకు మించి నగదును ఎట్టి పరిస్థితుల్లో వెంట తీసుకెళ్లరాదని, తనిఖీల సందర్భంగా అదనపు నగదును గుర్తిస్తే స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని కావున ప్రజలు తగు జాగ్రత్త వహించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో గాని ముఖ్యమైన సందర్భంలో నగదు తీసుకు వెళ్లే సందర్భంలో అవసరమైన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలని పేర్కొన్నారు. కావున ప్రజా ప్రతినిధులు సాధారణ పౌరులు ఎన్నికల ప్రవర్తన నీమావళిని ఉల్లంఘించకుండా అధికారులకు సహకరించగలరని ఆమె మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చెనమోని శంకర్.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహా సభలు కరీంనగర్ జిల్లాలో జరిగిన రాష్ట్ర మహాసభలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చెనమోని శంకర్ ఎన్నిక అయ్యారు. చెనమోని శంకర్ మత్స్యకారుల కోసం 20 సంవత్సరాల నుండి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో అనేక పోరాటాలు నిర్వహించి రంగారెడ్డి జిల్లాలో మత్స్యకారులకు అనేక సమస్యల పరిష్కారంలో ముందుండి నడిపినటువంటి నాయకుడు చెనమోని శంకర్ జిల్లా రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా ఎదగాలని మత్స్యకారులకు అనేక సమస్యల పరిష్కారంలో ముందుండి నడపాలని జిల్లా మత్స్యకారులు కోరుకుంటున్నారు. ఆ రకంగా ముందు వుండి నడవాలని వారికి జిల్లా మత్స్యకారుల అభినందనలు తెలియజేయడం జరుగుతుంది.

# సర్పంచ్ అభ్యర్థిగా నారన్నగారి కవిత రాంమోహన్ రెడ్డి నామినేషన్ దాకాలు

అక్షర విజేత గజ్వేల్:

మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నారన్నగారి కవిత రాంమోహన్ రెడ్డి ఎర్రవల్లి క్లస్టర్ లో నామినేషన్ దాకాలు సంబంధిత అధికారులకు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి గ్రామ ప్రజలు కవిత రాంమోహన్ రెడ్డి కె మా ఓటు అంటూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి,శుద్ధి నీరు రహదారులు,డ్రైనేజ్ వంటి ప్రాథమిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యతనిస్తానని తెలిపారు. ప్రజల నమ్మకానికి తగిన విధంగా సేవ చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఎర్రవల్లి గ్రామ యువకులు, ప్రజలు నన్ను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# నాటి దీక్షాదివాస్ తెలంగాణ సాధించిన దివ్యాస్త్రం

**-నేడు కాంగ్రెస్, బీజేపీ లను బొంద పెట్టే బ్రహ్మాస్త్రం**

**- స్థానిక సంస్థల ఎన్నికల 'యుద్ధానికి' బీఆర్ఎస్ సిద్ధం**

**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి**









అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నాటి దీక్షాదివాస్ తెలంగాణ సాధించిన దివ్యాస్త్రం. నేడు ప్రజావ్యతిరేక కాంగ్రెస్, బీజేపీ లను బొంద పెట్టే బ్రహ్మాస్త్రం అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ లో శని వారం పెద్ద ఎత్తున నిర్వహించిన దీక్షాదివస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో కేసీఆర్ ది ఎప్పటికీ చేరిపేయలేని సంతకమన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం ఎవరివల్ల కాదన్నారు. కేసీఆర్ చావు నోట్లో తలపెట్టిన దీక్షా దివాస్ చరిత్రలో చెరిగిపోని సంతకం. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన దమ్మున్న నేత కేసీఆర్ అని,తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పిన యోధుడు కేసీఆర్ అన్నారు. కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో నవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసి స్వరాష్ట్ర కల సకారానికి పునాది పడిన రోజు అన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను 36 పార్టీలను ఒప్పించి ,మెప్పించి రాష్ట్రం సాధించిన గొప్ప ఉద్యమ నేత కేసీఆర్ అని తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ చెట్టు తల్లి వేరు లాంటివారని ఎవడో వచ్చి పీకేయడానికి కేసీఆర్ మొక్కకాదని, వటావృక్షమని స్పష్టం చేశారు. అబద్దాల హామీలిచ్చి కాంగ్రెస్ కు ఓట్లెయాలని దండంపెట్టి నేడు అమలు చేయలేక ఆ హామీలకు పిండం పెడుతున్నారు. కేసీఆర్ ఇచ్చిన 24 గంటల కరెంటు వెలుగులు పోయి మళ్లీ చీకట్ల తెలంగాణ వచ్చిందని, రైతు బంధుకు రాం రాం పలికిందని, రెండు లక్షల రుణమాఫీ పేరుతో రైతులకు టోపీ పెట్టిందు అని, పెన్షన్లు మాయం చేసి అవ్వాతాతలకు గాయం చేసిండన్నారు. ఉద్యమ బాటలోఆశాలు, అంగన్ వాడీలు,ప్రభుత్వ ఉద్యోగులు, నిధుల కోసం గ్రామ పంచాయతీ సిబ్బంది పోరుబాట పట్టింద్రన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం సాధించి ఉండకపోతే రేవంత్ సీఎం కాదు కదా చెప్రాసీ కూడా అయివుండేవాడు కాదన్నారు. ఇక్కడి బుడ్డరు ఖాన్ మహేశ్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షుడు కాలేదని, భట్టి విక్రమార్క ఉప ముఖ్యమంత్రి అయ్యేవారా? అల్జీమర్ సుదర్శన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కాగలరా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ది 60 లక్షల సైన్యమని మా కార్యకర్తలు వ్యక్తులు కాదు మహాశక్తులు అన్నారు. కేసీఆర్ 500 కే వీ ట్రాన్స్ ఫార్మర్ అయితే మా కార్యకర్తలు 3 పేజ్ కరెంటు అని ముట్టుకుంటే మాడి మసై పోతారన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ పై తీవ్ర వ్యతిరేకత పెల్లు బికిందని, మళ్లీ వచ్చేది కేసీఆరేనంటూ ఎక్కడికక్కడ అన్నివర్గాల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని జీవన్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లా గులాబీ గడ్డ కేసీఆర్ అడ్డా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి.మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా.మాజీ ఎమ్మెల్సీ వి.జి గౌడ్.మాజీ జడ్పి ఛైర్మన్ విఠల్ రావు. ఆయేషా ఫాతీమా. మాజీ మేయర్ నీతుకిరణ్. ఉద్యమకారులు .బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మామడ మండలంలో మరో ఏకగ్రీవ ఎన్నిక... ఆరేపల్లి గ్రామస్తుల ఆదర్శ నిర్ణయం...

**-సర్పంచ్,ఉపసర్పంచ్ తో వార్డు సభ్యులు ఏకగ్రీవం!...**



అక్షరవిజేత మామడ: మండలం లో మొన్న వాస్తాపూర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక జరిగి ఆదర్శంగా నిలిలిచింది.ఇపుడు అదే బాటలో ఆరేపల్లి గ్రామం సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ వార్డు సభ్యులను ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ సర్పంచ్ గా జంగిలి రాజవ్వ,ఉపసర్పంచ్ గా ప్రేమ్ సింగ్ ఎనిమిది మంది వార్డు సభ్యులను ఎన్నుకుని ఆదర్శంగా నిలిచారు.



## గ్రామపంచాయతీ ఎన్నికలపై ఎంపీడీవో సమీక్ష

అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం ఎంపీడీవో స్వాతి అధ్యక్షతన పార్టీ అధ్యక్షులు,సభ్యులు,ప్రజా ప్రతినిధుల చేనామినేషన్ల ప్రక్రియ,బ్యాంకు ఖాతా,పోలింగ్ కేంద్రాలు మరియు ఇతర అంశాల గురించి సమావేశం ఏర్పాటు చేసి సలహాలు,సూచనలు సేకరించారు.

కార్యక్రమంలో దారం ఆదిరెడ్డి, శ్రీనివాస్, మల్లేశం, హరినాథ్ అనిల్ పలువురు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగించారని ఫిర్యాదు




అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఉదయం 11:30 గంటలకు ఏన్ సి సేవలు మరియు సాధారణ ఓపి సేవలు జరుగుతున్న సమయంలో ఒక రోగి జిఆర్ బిఎస్ పరీక్ష కోసం వచ్చారని గర్భిణీలు మరియు ఇతర రోగులు క్రమపద్ధతిలో పరీక్షల కోసం వేచి ఉన్నారని చెప్పినా వినకుండా వినకుండా స్థానిక రాజకీయ నాయకుడి తో ల్యాబ్ టెక్నీషియన్‌కి నేరుగా ఫోన్ చేయించి క్యూలో ఉన్నవారిని పక్కన పెట్టి వెంటనే రక్త నమూనా తీసి రిపోర్ట్ చేయాలని తెలిపారని,సుమారు 10 మంది వ్యక్తులు,ల్యాబ్ టెక్నీషియన్‌పై దూకుడుగా ప్రవర్తించారు.నీకు బుద్ధి చెబుతాం అంటూ బెదిరింపులు చేశారని,లేడీ మెడికల్ ఆఫీసర్ అనుమతి లేకుండా నేరుగా లోపలికి వచ్చి అరుస్తూ,ఎగతాళి చేస్తూ,గౌరవం లేకుండా ప్రవర్తించారని తగిన రక్షణ మరియు మద్దతు కల్పించాలని జిల్లా కలెక్టర్ మరియు స్థానిక సీఐ కి ఫిర్యాదు చేశారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**-చిగురుమామిడి మండలంలో బీజేపీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి**

**-బాస సత్యనారాయణ రావు, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు**

**-కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డి గారు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



అక్షర విజేత: చిగురుమామిడి

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బీజేపీ చిగురుమామిడి మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా బాస సత్యనారాయణ రావు,కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డి లు హాజరై మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీ గా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అనేక నిదులు తేచ్చి పార్లమెంటు లోని గ్రామాలను అభివృద్ధి చేశారని తెలిపారు చిగురుమామిడి మండలం లో ఈ.జీ.ఎస్ నిధుల ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్లు ప్రజల త్రాగు నీటి అవసరం కోసం బోర్లు ఇందుర్తి నుండి సుందరగిరి వరకు,ఇందుర్తి నుండి హుస్నాబాద్ వరకు 39 కోట్లతో సీ.ఐ.ఆర్.ఎఫ్ నిధులతో రోడ్లు వేసి మండలాన్నీ అభివృద్ధి బాటలో ఉంచుతున్నారన్నారు.అదే పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్ళు, పరీక్ష ఫీజులు మండలం లోని అన్ని గ్రామాల కు సీసీ రోడ్లు కమ్యూనిటీ భవనాలకు నిదులిచ్చి అభివృద్ధి చేశారన్నారు గత పదకొండు సంవత్సరాలుగా గ్రామాలకు నిధులిచ్చి అభివృద్ధి చేసింది బీజేపీ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వమేననీ తెలిపారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ లు అమలు చేయడం లో పూర్తిగా విఫలమైందన్నారు.కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధుల కోసం మాత్రమే ఈ ఎన్నికలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తుందని రేపు సర్పంచులు గా గెలిచిన తర్వాత కూడా గ్రామాలను అభివృద్ధి చేసేది కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అని అన్నారు. చిగురుమామిడి మండలం లో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బీజేపీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ ,మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్ బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ బుద్దర్తి మహేందర్,పన్యాల శ్రీధర్ రెడ్డి, కంది శంకర్, గందె చిరంజీవి, నక్క రాజేందర్ శ్యమకుర చంద్ర శేఖర్ రెడ్డి శమకూర మోహన్ రెడ్డి దొంత కర్నాకర్ కాలువల సంపత్ రెడ్డి,సిద్దెంకి అనిల్ పైసా అనిల్ తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన స్వతంత్ర అభ్యర్థి రాచకొండ హరీష్



అక్షర విజేత గజ్వేల్ :

జగదేవపూర్ గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా రాచకొండ హరీష్ నామినేషన్ దాఖలు చేశారు, శనివారం జగదేవపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు తన నామినేషన్ పత్రాలను అందజేశారు,ఈ కార్యక్రమంలో వారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మొదటి విడత నామినేషన్



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల పరిషత్ కార్యాలయం లో నామినేషన్ కేంద్రాన్ని ఉమ్మడి జిల్లా ఎక్స్ పెండేచర్ అధికారి జుల్ఫీ సందర్శించారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలనను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులతో మాట్లాడుతూ నామినేషన్ల పరిశీలన లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరీక్షించాలని సూచించారు.. అదేవిధంగా పోటీ చేసే అభ్యర్థులు ఇంటి పన్ను పాత బకాయిలు ఏమైనా ఉన్నాయా లేవా అని పరిశించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షాకీర్ అలీ, ఎం పీ ఓ క్రాంతి కుమార్, తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ రమేష్, ఎస్సై ప్రవీణ్ రెడ్డి ఎలక్షన్ అధికారులు తదితరులు ఉన్నారు.

## మార్కూక్ సర్పంచ్ అభ్యర్థిగా లలిత రాజు నామినేషన్ దాఖలు




అక్షర విజేత గజ్వేల్

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా లలిత రాజు శనివారం రోజు రంగనాయక స్వామి ఆలయం నుండి నాయకులతో,కార్యకర్తలతో గ్రామ ప్రజలతో పెద్ద ఎత్తున బయలు దేరి మర్కూక్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సిపియం మాజీ మండల కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య సాగర్ అకాల మృతి.

**-మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సంతాపం వ్యక్తం.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

సిపియం పార్టీ సీనియర్ నాయకులు, యాచారం మండల సిపియం మాజీ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య సాగర్ కొద్దిసేపటి క్రితం అకాలమరణం చెందారనే వార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. నిరంతరం పేద ప్రజల కోసం తపించిన బ్రహ్మయ్య మరణం చాలా బాధాకరమని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి(బంటి), సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఇబ్రహీంపట్నం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్-143)యూనియన్ నియోజకవర్గం అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ సాగర్, ఇబ్రహీంపట్నం సగర సంఘము నాయకులు ఆకాంక్షించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి యువకులారా..

అక్షర విజేత,పుల్కల్ (ప్రతినిధి)
తెలంగాణ లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి అయితే యువత కీలక పాత్ర పోషించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్యలి అన్నారు.యువత గ్రామాభివృద్ధికై నడుం కట్టి కదంతొక్కితే అద్భుతాలు సాధించవచ్చు .కానీ మాకెందుకులే అని నిర్లక్ష్యంవహిస్తే స్వార్థపరులు అధికారంలోకి వస్తే మీ గ్రామాభివృద్ధి కుంటుపడుతుంది.అంతేకాదు మీరుచదివిన చదువు,పొందిన విజ్ఞానం బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది.అంతేకాదు మీరు కూడా స్వార్థపరుల పాలనలో నలిగిపోతారు. వీలైతే మీరే ఎన్నికల్లో పోటీ చేసి గ్రామానికి మంచి నాయకత్వం ఇవ్వండి. లేదంటే సామాజిక బాధ్యత గల యువకులుగా మీ పాత్రను నిర్వహించండి.అవకాశం, అదృష్టం ఎవరికి రాదు. వచ్చిన అవకాశాన్ని వదులుకోకండి.మనకెందుకులే అని మౌనంగా ముసుకోని కూర్చుంటే అక్షర ముక్కరాని వాడు, కనీసం నామినేషన్ పత్రం కూడా స్వంతగా రాయలేని వాడు బరిలో నిలిస్తే, గ్రామానికి అరిష్టం.గ్రామ అభివృద్ధి చేయడం దేవుడెరుగు,ప్రజల రక్తాన్ని పిల్చి, స్వంత ప్రయోజనాల కోసం, అవినీతి అనకొండాల అవతారం ఎత్తి, గ్రామాన్ని సర్వ నాశనం చేస్తారు.దయచేసి అర్థం చేసుకోని మరుగుతున్న ఉడుకు రక్తమా మేల్కొనండి యువకులు గెలిస్తే చరిత్ర ఓడితే అనుభవం.యువతరం స్థానిక



రంగంలో కాలుబంగారం పెట్టండి.రాజకీయాల్లో మార్పులు రావాలి, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతరానికి స్వాగతం పలకండి యువతకి అండగా నిలవండి.యువకుల్లారా! రోజుకి రెండు మూడు గంటలు మీ గ్రామాలకోసం ఆలోచించండి.గ్రామాభివృద్ధికి కారకులు కండి,భావి తరాలకు మార్గదర్శకులుగా మారండి,తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సాధనలో భాగస్వాములు కండి.ఎన్నికలలో ఎన్నో కలలు చూపించి ,కులం,మతం,ధనం,బలం ప్రయోగించి అధికారం చేజిక్కించుకోవాలనే స్వార్థపరుల కుట్రలను పటాపంచలు చేయండి.డబ్బు ఖర్చు చేసి వచ్చే నాయకులు పెట్టిన ఖర్చు రాబట్టుకోవాలనుకోవడం సహజం.పనులు చేయాలనుకోరని ప్రజలను అవగాహన పరచండి యువత చైతన్యంతో అభివృద్ధి వైపుఅడుగేయండి.గ్రామాభివృద్ధిని సాధించండి సాధించాడని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య పిలుపునిచ్చారు

## బ్యాంక్ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



అక్షర విజేత, కంగ్టి నవంబర్ 29)
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కంగ్టి పరిధిలో దామరగిద్ద గ్రామంలో తడ్కాల్ బ్యాంక్ మేనేజర్ అవగాహన ప్రజలకు తెలియజేశారు. ఫోన్ కు వచ్చిన ఓటీపీలు ఎవరికి చెప్పవద్దని బ్యాంకు మేనేజర్ మహేందర్ అన్నారు శనివారం దామరగిద్ద పీఎం గ్రామస్తులకు ఆయన అవగాహన కల్పించారు ఓటిపి లకు సంబంధించిన బ్యాంకు నుంచి ఎవరు కాల్ చెయ్యరని వాటిని అడగరు అడిగితే మాత్రం సైబర్ నెరగాలేనని అనుమానించాలని ఎట్టి పరిస్థితుల్లో ఓటీపీలు చెప్పరాదని ఓటిపి చెప్తే బ్యాంక్ ఖాతా ఖాళీ ఖాళీ ఖాళీ దానికి బాధ్యులు మీరేనని తెలియజేశారు ఈ కార్యక్రమాల్లో బ్యాంక్ క్యాషియర్ ప్రశాంత్,వి వో ఏ శ్రీపతి తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై పరిశీలకుల సమీక్ష



అక్షర విజేత, సంగారెడ్డి, నవంబర్ 29)
జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల పారదర్శక నిర్వహణకు ఆయా నోడల్ అధికారులు తమ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు కార్తీక్ రెడ్డి, రాకేష్ లు అన్నారు.జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో శనివారం నాడు గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణపై జిల్లా నోడల్ అధికారులతో సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి,మరియు వ్యయ పరిశీలకులు రాకేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన వివిధ ఏర్పాట్లను పరిశీలకులకు వివరించారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటితో ముగిసిందని, రేపటి నుండి రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుందని తెలిపారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ మేరకు జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నందున, అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా, నోడల్ అధికారులకు కేటాయించిన విధుల అమలు, ఏర్పాట్ల పురోగతి గురించి పరిశీలకులు ఆయా నోడల్ అధికారులతో వివరంగా అడిగి తెలుసుకున్నారు.ఆయా నోడల్ అధికారులు తమ తమ బాధ్యతల పరిధిలో చేపట్టిన చర్యలను పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా పరిశీలకులు పలు సూచనలు చేసారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## విశ్వబసవ ధర్మ అనుభవమంటప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



అక్షర విజేత,నారాయణఖేడ్
బీదర్ జిల్లాలోని బసవకల్యాణ్ లో ప్రసిద్ధి చెందిన అనుభవ మంటప దేవస్థానం లో విశ్వబసవ ధర్మ ట్రస్ట్ అనుభవమంటప కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని డాక్టర్ బసవలింగ పట్టదేవరు ఎమ్మెల్యే ని సన్మానించి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు శ్రీకాంత్ పి ఏ సి ఎస్ ఛైర్మెన్ గుండె రావు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



## దీక్ష దివస్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్





అక్షర విజేత,అందోల్
సంగారెడ్డి జిల్లా కంది మండలంలో అమర నిరాహార దీక్ష ప్రారంభించిన సందర్భంగా క్షణం గెలుపు మలుపులు నిలిచిన ఆస్తిత్వ రణం చరిత్ర మలుపు తిరిగి ఉన్న రోజు అని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు నవంబర్ 29 తారీఖున తెలంగాణ వచ్చాడో కెసిఆర్ సచ్చాడు నినాదంతో కేసీఆర్ దీక్ష ప్రారంభించిన రోజు దీక్ష దివస్ సందర్భంగా ఆందోల్ నియోజకవర్గం బి ఆర్ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాజీ జెడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి దేవి ప్రసాద్ చంటి రాహుల్ కిరణ్ పైతర సాయికుమార్ ఆందోల్ నియోజకవర్గం కార్యకర్తలు చాపల వెంకటేశం బిర్లా శంకర్ విజయ్ కుమార్ సంతోష్ రఫిక్ బబ్లు ఇమ్రాన్ ఖాన్ దాసరి దుర్గేష్ కర్ణాకర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేసిన సి ఐ





అక్షర విజేత, కోహిర్
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం లో కోహిర్ మండల్ లోని పలు గ్రామ లలో స్థానిక సర్పంచ్ ఎన్నికల కేంద్రాలైన దిగ్వాల్, బిలాల్ పూర్,గోడిగర్ పల్లి,పోతిరెడ్డి పల్లి,పిచ్చరెగాడి,శనివారం నాడు కోహిర్ సబ్- ఇన్స్పెక్టర్ నరేష్ ఆధ్వర్యంలో జహీరాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగం నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగం మాట్లాడుతూ నామినేషన్స్ వేసే ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు తప్పని సరిగా పాటించవలసిందిగా వారు సూచించారు.అభ్యర్థులు ఎన్నిక కేంద్రానికి పాటించవలసిన నియమాలు కేంద్రానికి 100 మీటర్ల దూరంలో అభ్యర్థులు ఉండవలెను నామినేషన్స్ వేసే ప్రజా ప్రతినిధులు వెంట ఇద్దరు సభ్యులు రావలెను లేనిచో చట్ట్యా పరమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు.

## ఏటూరునాగారం విద్యుత్ శాఖ డి ఈ గా పురుషోత్తం



అక్షర విజేత, వాజేడు
నూతనంగా ఏటూరునాగారం డివిజన్ ఏర్పడింది విద్యుత్ శాఖ డిఈ జె పురుషోత్తం బాధ్యతలు స్వీకరించారు ధర్మారం విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో శనివారం నూతన డిఈ గారిని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వాజేడు ఏఈ హర్షద్ అహ్మద్ ధర్మవరం ఏ ఎల్ ఎం రమేష్. హన్మాండ్ సురేష్ ఎట్లా బాబు ఆపరేటర్ రుద్రప్రతాప్ హరిబాబు రహీం తదితరులు పాల్గొన్నారు

# మనోహర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి



అక్షర విజేత, నాగల్ గిద్ద
నాగల్ గిద్ద మండల పరిధిలోని శేరి దామర్ గిద్ద గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ శేరికర్ పండరి నాథ్ తండ్రీ కీర్తిశేషులు శేరికర్ మనోహర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి.ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు మనోహర్ పెద్ద కుమారుడు శేరికర్ శరుణప్ప, సామాజిక శాస్త్ర ఉపాధ్యాయుడు గుండె రావు పటేల్, పిఏసిఎస్ చైర్మన్ శ్రీకాంత్, స్వామిదాస్, మాజీ వర్డ్ మెంబర్ నాసిర్ మియా, ఫ్రెండ్స్ డాబా ఓనర్ లాలూ ముదిరాజ్, పకీర్ యాధుల్ సాబ్, మాజీ స్కూల్ చైర్మన్ స్థానిక ఎన్నికలో సర్పంచ్ కు పోటీ చేసే మల్గే రాజు, గైని నర్సింలు,జె .శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసే అభ్యర్థులకు పలు సూచనలు చేసిన అధికారులు,పోలీసులు



అక్షర విజేత,రాయికోడ్ 29నవంబర్)
గ్రామ పంచాయతీ 2వ విడత ఎన్నికల్లో భాగంగా ఆదివారం నుండి నామినేషన్ ప్రక్రియ మొదలుకానున్న నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల అధికారులు, పోలీసులు నామినేషన్ వేసే అభ్యర్థులకు శనివారం పలు సూచనలు చేశారు,ఈ సందర్భంగా ఎంపీడీఓ మసూద్ షరీఫ్ మాట్లాడుతూ మండలంలోని 4,5 గ్రామాలను కలిపి ఒక క్లస్టర్ గా విభజించి మొత్తం 7 నామినేషన్ కేంద్రాలను నిర్ణయించడం జరిగిందని,ఆయా గ్రామల పరిధిలోని నామినేషన్ కేంద్రాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5గంటల నిర్ణీత సమయంలో మాత్రమే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సంబంధిత పత్రాలతో నామినేషన్ దాఖలు చేయాలని మరియు నామినేషన్ కేంద్రాలలోకి నామినేషన్ వేయుటకు వచ్చిన వ్యక్తి తో పాటు కేవలం ఇద్దరినీ మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగుతుందని అలాగే నామినేషన్ వేసే అభ్యర్థి జనసమూహంతో ర్యాలీగా వచ్చేటట్లు అయితే ముందుగానే తహశీల్దార్ అనుమతి పొందాలని తెలిపారు.ఎస్సై చైతన్య కిరణ్ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాలలోకి నామినేషన్ వేయుటకు వచ్చిన వ్యక్తి తో పాటు కేవలం ఇద్దరినీ మాత్రమే అనుమతి ఉన్నందున మిగతా వాళ్ళు,వారి వాహనాలు కేంద్రాల నుండి 200 మీటర్ల దూరంలో ఉండాలని సూచిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

## శ్రీరామ మందిరం అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో డాక్టర్ డి ఓం ప్రకాష్ ఘనంగా సన్మానం



అక్షర విజేత, నారాయణఖేడ్
పట్టణంలో శ్రీరామ మందిరం అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ డి ఓం ప్రకాష్ కి అయ్యప్ప స్వాములు అందరూ కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో గురుస్వామి శివానంద్ గురుస్వామి మాట్లాడుతూ ఓం ప్రకాష్ స్వామి అంటేనే ఎల్లప్పుడు సేవలలో ముందుండే స్వామి గారు అనునిత్యం ప్రజల కోసం ఆలోచించే మంచి వ్యక్తిత్వం గల స్వామి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో గురుస్వామి శివానంద్ గురుస్వామి, సునీల్ గురు స్వామి, మల్లు పటేల్ గురుస్వామి, పాండు గురు స్వామి, అర్థం రమేష్ గురుస్వామి, మోహన్ లాల్ గురు స్వామి, ప్రశాంత్ లాల్ గురు స్వామి, దత్తు గురుస్వామి, చెన్ను పటేల్ స్వామి,రవి స్వామి, నగేష్ స్వామి,ప్రకాష్ ఆచార్య స్వామి, సురేష్ స్వామి, మదన్ స్వామి, నవీన్ స్వామి మరియు శ్రీరామ మందరా అయ్యప్ప సేవ సమితి స్వాములు అందరూ స్వాములు పాల్గొన్నారు.

# నేటి నుండి నామినేషన్ల స్వీకరణ



అక్షర విజేత,అందోల్
30 నుండి నామినేషన్ల స్వీకరణ జోగిపేట్ శనివారం ఆందోల్ మండలంలోని ఆయా గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ నిర్వహిస్తున్న సందర్భంగా నామినేషన్ల ప్రక్రియ ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు రిటర్నింగ్ అధికారులు మరియు సహాయక అధికారులు అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందని ఆందోల్ ఎంపీడీవో తెలిపారు నామినేషన్ల పక్కలో పాటించవలసిన జాగ్రత్తల గురించి సలహాలు సూచనలు తెలియజేయాలని జోగిపేట ఎస్సై పాండు ఎంపీడీవో అధికారులకు సూచనలు సలహాలు చేశారు

# జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు









అక్షర విజేత, సంగారెడ్డి

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో మహిళా, శిశు, వికలాంగుల, మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య క్రీడా పోటీలను ప్రారంభించి పాల్గొన్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,దివ్యాంగులు సకలాంగులకు ఏమాత్రం తీసిపోకుండా అన్ని రంగాలలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్నారని అన్నారు. వికలాంగత విజయానికి అడ్డు కాదని, పట్టుదల ఆత్మవిశ్వాసంతో అనుకున్నది సాధించాలని ఉద్బోధించారు. ప్రభుత్వం అందరి కోసం సమాన అవకాశాలు, సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. క్రీడలు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు వారిలోని ప్రతిభను వెలుగులోకి తెస్తాయని అన్నారు. కార్యక్రమంలో వివిధ క్రీడా విభాగాల్లో జిల్లా వ్యాప్తంగా వచ్చిన దివ్యాంగులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వీరికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రన్నింగ్, షాట్‌పుట్, వీల్‌చెయిర్ రేస్, ఇండోర్ గేమ్స్ తదితర విభాగాల్లో పోటీలు జరిగాయి. ఆయా పోటీలను కలెక్టర్ ప్రత్యేకంగా దగ్గరుండి పరిశీలించడంతోపాటు క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ లలిత కుమారి, యువజన సంక్షేమ శాఖ అధికారి ఖాసిం బే గ్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. వసంత్ రావు,అధికారులు, కోచ్‌లు, వాలంటీర్లు,దివ్యాంగులు,జిల్లా దివ్యాంగుల అసోసియేషన్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేవన సిద్దేశ్వర స్వామి దేవస్థాన ఆవరణలో భజన కార్యక్రమం





అక్షర విజేత, ఝరాసంగం

ఝరాసంగం మండలం లోని ఈదు ల పల్లి శ్రీ రేవన సిద్దేశ్వర స్వామి దేవస్థానం లో భజన కార్యక్రమందశమి సందర్భంగా శనివారము శ్రీ స్వామివారికి ఉదయం రుద్రాభిషేకం పూజ రాత్రి భజనలు అన్నదానం శ్రీ మఠం కాశీనాథ్ స్వామి సత్యగామా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల్లో నుండి భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.. ఈ కార్యక్రమం లో శ్రీ రేవన సిద్దేశ్వర స్వామి దేవస్థాన కమిటీ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సభ్యుని నేత్రదానం

కావలి, అక్షర విజేత,

కావలి పట్టణం,విక్రుతివారి వీధికి చెందిన కావలి రెడ్ క్రాస్ జీవిత సభ్యుడుపసుపులేటి శివకుమార్ (56) శనివారం తెల్లవారుజామున వారి స్వగృహంలో మరణించారు. వారి సమీప బంధువు పోలు వెంకట గిరిప్రసాద్ మరియు రెడ్ క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి ప్రేరణతోకుటుంబసభ్యులు పసుపులేటి విజయలక్ష్మి( భార్య) మరియు పి. శ్వేత,పి. శిల్ప (కుమార్తెలు) అంగీకారంతో శివ కుమార్ నేత్రాలను నెల్లూరు ప్రభుత్వఆసుపత్రికి దానం చేశారు. ఆయన కార్నియాలను కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ సేకరించారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి. రవిప్రకాష్ నేత్రదాన ప్రశంసాపత్రాన్ని కుటుంబసభ్యులకు అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. డిబియస్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు,కావలి రెడ్ క్రాస్ జీవితసభ్యులు ఆవులవిజయ్ కుమార్,నరసాపురంరాము తదితరులు నేత్రదాత భౌతికకాయానికి నివాళులు అర్పించారు. కావలి రెడ్ క్రాస్ నేత్రదాన విభాగంకన్వీనర్ ఇలింద్ర శ్రీవాణి మాట్లాడుతూ,ఇది కావలి రెడ్ క్రాస్ మరియు అభయం సంస్థల ఆధ్వర్యంలో జరిగిన 153వ నేత్రదానమని పేర్కొన్నారు. మరణానంతరం నేత్రదానంచేయ్యడానికి రెడ్ క్రాస్ లేదా అభయం సేవ సంస్థ కార్యాలయాలలో సంప్రదించాలని కోరారు.

# రైతుల ఆర్ధిక అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి



అక్షర విజేత, తర్లుపాడు

తర్లుపాడు మండలం చెన్నారెడ్డి పల్లి లో రైతన్న మీకోసం తర్లుపాడు మండల వ్యవసాయ శాఖ ఏఓ జ్యోష్ణ దేవి అధ్యక్షతన నిర్వహించారు, రైతుల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ రైతుల అభివృద్ధి, ఆర్థిక బలోపేతం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందిఅని మార్కాపురం నియోజకవర్గ శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి పేర్కొన్నారు తర్లుపాడు మండలం చెన్నారెడ్డి పల్లి గ్రామం లో శనివారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమం లో అయన పాల్గొని రైతులతో ముఖాముఖి మాట్లాడారు,

చెన్నారెడ్డిపల్లి గ్రామంలో 57,57,000 విలువ గల అన్నదాత సుఖీభవ రెండో విడత రైతులకు అందించారని తెలిపారు. ముంతా తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ముందస్తు ప్రణాళికలతో నష్టాన్ని తగ్గించగలిగామని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం ద్వారా మామిడి, నిమ్మ, బత్తాయి వంటి పండ్ల పెంపకాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది. చిరుధాన్యాలు, మిరప, ప్రత్తి వంటి పంటలతో పాటు కంది, మినుము, పెసర వంటి పప్పు దినుసులు పండించే రైతులు చిన్నపాటి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని, కందిపప్పు, మినపప్పు, కారం వంటి ఉత్పత్తులను తయారు చేసి స్వయం ఉపాధి ద్వారా గిట్టుబాటు ధర పొందేలా ప్రభుత్వం సహకరిస్తుంది.

వీటి ఏర్పాటుకు సబ్సిడీ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుంది. సాంకేతికత వ్యవసాయవిధానాలుటెక్నాలజీనిఉపయోగించుకుంటూ దిగుబడి పెంచేలా రైతులకు పనిముట్లపై సబ్సిడీ అందిస్తారని ఓసీలకు, బీసీ లకు 70%ఎస్సీ, ఎస్టీలకు: 90%రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించి, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు.

గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో రైతులకు అనేక మేలు చేకూర్చడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలోమార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ జడ్పిటిసి రావి బాషాపతి రెడ్డి, తర్లుపాడు మండల టిడిపి అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, చెన్నారెడ్డి పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కోటపాటి వెంకటరెడ్డి,యువనాయకులు రావి కపిల్ రెడ్డి,తర్లుపాడు మండల టిడిపి నాయకులు పి గోపినాథ్ చౌదరి, కంచర్ల కాశయ్య, ఈర్ల వెంకటయ్య,బొంబాయి వలి,కాళంగి పెద్ద శ్రీను,గోసు వేంకటేశ్వర్లు, గుర్రపుశాల నరసింహ, నంబుల లక్ష్మయ్య, గౌతుకట్ల సుబ్బయ్య,కందుల చిట్టిబాబు, మేకల వెంకట్,ఏసెపోగు జాన్,ఐటిడిపి మండల అధ్యక్షులు శ్యామ్ ప్రతాప్,ఈర్ల పెద్ద కాశయ్య,చెన్నారెడ్డి టిడిపి నాయకులు అరికట్ల వెంకటేశ్వర రెడ్డి, కుందురు సత్యనారాయణ రెడ్డి,జనసేన నాయకులు చీకటి శివాకాశి,మండల అధికారులు మార్కాపురం ఏఓ బుజ్జి బాయ్,రెవిన్యూ ఆర్ ఐ శ్రీ చరణ్,ఎంపీడీఓ కార్యాలయ ఏఓ బుర్రి చంద్రశేఖర్, ఈపిఓఆర్డీ జి రాఘవరావు, వెటర్నరీ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, హార్టీకల్చర్ అధికారి రమేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు



# నేడు బడుగువానిలంక దుర్గమ్మ తీర్థ మహోత్సవం

అక్షర విజేత,ఆలమూరు,



: ఆలమూరు మండలం బడుగువానిలంక పంట పొలాల్లో కొలువైయున్న విజయ దుర్గమ్మ వారి తీర్థ మహోత్సవం ఆదివారం ఎంతో వైభవంగా జరగనుంది. లంక రైతుల ఆరాధ్య దైవంగా ఈ అమ్మవారిని కొలుస్తారు. ఈ లంక భూముల్లో సాగయ్యే పూల, కూరగాయ, వాణిజ్య పంటలకు ఈ అమ్మవారు అండగా ఉంటారని రైతుల నమ్మకం. అందుకునే ఈ లంకల్లో భూములున్న ఆలమూరు మండలంతో పాటు కడియం, ఆత్రేయపురం, రావులపాలెం మండలాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున కుటుంబ సభ్యులతో ఇక్కడికి తరలివచ్చి అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకుంటారు. అలాగే లంక గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ఈ అమ్మవారి తీర్థ మహోత్సవంకు విచ్చేస్తారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతమంతా ఆలయ కమిటీ వారు విద్యుత్ అలంకరణతో తీర్చిదిద్దారు. అలాగే పలు సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఆలమూరు ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

# కంభంలో మద్యం షాపులో దొంగతనం

### లక్ష యాభై వేల రూపాయల నగదు చోరీ

కంభం: కంభం బస్టాండ్ సమీపంలో గల శ్రీ విజయ దుర్గ వైన్ షాప్ లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన శనివారం జరిగింది వివరాల్లోకి వెళితే ఉదయం షాపు ఓపెన్ చేయడానికి వచ్చిన యజమాని దొంగలు పడ్డారని గ్రహించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా సమాచారం అందుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. షాపు యజమానిని విచారించగా మద్యం షాపులోని కౌంటర్లో లక్ష యాభై వేల రూపాయల నగదు చోరీకి గురి అయిందని తెలిపాడు. చోరీ చేసే సమయంలో దుండగులు షాపులోని హార్డ్ డిస్క్, మానీటర్లను షాపు వెనక ఉన్న మురికి కాలువలో పడి వేసినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి వెంటనే క్లూ టీం ను రంగంలోకి దింపి వేలిముద్రలు సేకరించారు. సాధ్యమైనంతవరకు త్వరలో దొంగలను పట్టుకుంటామని ప్రజలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, పోలీసుల నిఘా నిరంతరం ఉంటుందని సీఐ మల్లికార్జున తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ వారం రోజులు ముందు ఇదే షాపు ముందు రెండు షాపులలో దొంగతనం జరిగిన సంఘటన మరువకముందే మరో దొంగతనం జరగడంతో ఆ ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.





# తిరుమల కల్తీనెయ్యి కేసు మరో 11మందిని నిందతులుగా చేర్చిన అధికారులు



తిరుమల,నవంబర్29(

తితిదే కల్తీ నెయ్యి కేసులో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ వేగవంతం చేసింది. కేసు నమోదు చేసిన సమయంలో 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్.. తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. వారిలో ఏడుగురు తితిదే ఉద్యోగులు ఉన్నారు. 2019–2024 మధ్య తితిదే కొనుగోలు విభాగంలో పని చేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై సిట్ కేసులు నమోదు చేసింది. గతంలో జీఎంలుగా పని చేసిన జగదీశ్వర్‌రెడ్డి, మురళీకృష్ణ, ఎస్వీ గోశాల పూర్వ డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి ఇందులో ఉన్నారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు పేర్కొన్న నిందితుల సంఖ్య 35కి చేరింది. వారిలో 10 మందిని అరెస్టు చేశారు.

# రుక్మిణి ఖాతాలో మూడు పాన్ ఇండియాలు



ఇటీవలి కాలంలో రష్మిక మందన్న, కియరా అద్వాణీ, శ్రీలీల లాంటి పాపులర్ పేర్లు మాత్రమే వింటున్నాం. అలాంటి సమయంలో రేస్ లోకి దూసుకొచ్చింది రుక్మిణి వసంత్. ఈ బ్యూటీ కాంతార 2లో రాకుమారి పాత్రలో అద్భుత అభినయంతో ఆకట్టుకుంది. కాంతార 2 బాక్సాఫీస్ వద్ద దాదాపు 800కోట్లు వసూలు చేసింది. ఈ సినిమాతో పాటు, యష్‌తో %-%టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్%-%, జూనియర్ ఎన్టీఆర్ తో మోస్ట్ అవైటెడ్ %చీ=%నీల్ ప్రాజెక్టులోను నటిస్తోంది. రుక్మిణి కెరీర్ ఇటీవల కొత్త దశలోకి ప్రవేశించింది. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించడం ఖాయమని, ఇద్దరు బిగ్గెస్ట్ పాన్ ఇండియన్ స్టార్లతో సినిమాలు తన రేంజును అమాంతం పెంచేస్తాయని కూడా అంచనా వేస్తున్నారు. రెండు క్రేజీ పాన్ ఇండియన్ సినిమాలు 1000 కోట్ల క్లబ్ లో చేరతాయని కూడా ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ రెండు సినిమాలతో పాటు మరో పెద్ద స్టార్ తో పాన్ ఇండియన్ సినిమాకి రుక్మిణి సంతకం చేయబోతోందన్న గుసగుస కూడా వినిపిస్తోంది. ఇక రుక్మిణి గురించి తెలుసుకోవాల్సిన చాలా విషయాలున్నాయి. ఈ భామ ఇకపై ఒకసారి ఒక విషయంపై మాత్రమే దృష్టి సారిస్తానని చెప్పింది. ఫోన్‌లు మన దృష్టిని చెదరగొట్టగలవు. కాబట్టి కొన్నిసార్లు నేను జర్నల్ లేదా స్కెచ్ చేసాను. పాత్ర నుండి భావోద్వేగపరంగా కొట్టుకుపోకుండా ఒక వస్తువుపై ఘాఢంగా దృష్టి పెట్టడానికి స్కెచింగ్ నాకు చాలా సహాయపడిందని రుక్మిణి తెలిపింది. రుక్మిణి నటనలోకి అడుగుపెట్టడానికి చాలా కాలం ముందు నుండి కథలను చాలా ప్రేమిస్తుంది. తన బాల్యం లోనే అమర్ చిత్ర కథ - టింకిల్ కామిక్స్ చదివిన రోజులను గుర్తు చేసుకుంది. స్వచ్ఛమైన హాస్యం కోసం, డెర్రీ గర్ల్స్ ఆమె ఎంపిక. తనకు ఓం శాంతి ఓం ఇష్టమైన చిత్రం అని కూడా చెప్పింది. ఇది పరిశ్రమను ప్రేమ సహా ఎప్పుడూ ద్వేషం నుంచి బయటపడేలా చేస్తుంది. నేను దానిని చూసిన ప్రతిసారీ కొత్తదాన్ని కనుగొంటాను అని రుక్మిణి చెప్పింది.

## స్పిరిట్‌లో హిందీనటి కాజోల్ నటిస్తుందా?



ప్రభాస్ హీరోగా, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'స్పిరిట్'. ఈ చిత్రం మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ఇటీవల పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుటుండగా.. ఈ ప్రాజెక్ట్ గురించి ఇండస్ట్రీలో ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం జోరుగా వినిపిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోయిన్ కాజోల్ దేవగణ్ కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. 'స్పిరిట్' చిత్రంలో మొదట హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ నటి కరీనా కపూర్ పేరు వినిపించినప్పటికీ, ఆమె ఆ రూమర్‌లను ఖండించారు. ఇప్పటికే ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిప్తి దిమ్రి ఎంపికయ్యారు. తాజాగా అందిన సమాచారం ప్రకారం, 'స్పిరిట్'లో ఒక శక్తివంతమైన పాత్ర కోసం దర్శకుడు సందీప్ రెడ్డి వంగా బాలీవుడ్ నటి కాజోల్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. కాజోల్‌కి కూడా స్క్రిప్ట్ బాగా నచ్చిందని ఆమె ఈ ప్రాజెక్ట్‌లో భాగమవడానికి పాజిటివ్‌గా స్పందించినట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ వార్త నిజమైతే, 'స్పిరిట్' కాజోల్‌కు మొదటి తెలుగు సినిమా కానుంది. ఆమె ఇంతకుముందు కొన్ని తమిళ చిత్రాలలో నటించినప్పటికీ, తెలుగులో ఇప్పటివరకు నటించలేదు. కాజోల్ లాంటి నటి 'స్పిరిట్' టీంలో చేరితే, ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత బలం, క్రేజ్ వస్తుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ వార్తపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## ఓటిటి వేదికగా శివ విడుదల చేస్తాం: నాగ్



ఒకప్పటి కల్ట్ క్లాసిక్ 'శివ' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మరోసారి సందడి చేసిన క్రమంలో.. ఇప్పుడీ చిత్రాన్ని ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని నాగార్జున చెప్పారు. తాజాగా గోవా వేదికగా జరిగిన ఇఫి వేడుకలో ఆయన పాల్గొన్నారు. 'శివ' గురించి, ఏయన్నార్ చిత్రాల గురించి మాట్లాడారు. శివ' రీరిలీజ్ వెర్షన్ ఓటీటీలో విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి . ఇప్పటికే పలు సంస్థలతో చర్చలు జరిపాం. ఎంతో కష్టపడి దీన్ని 4కే వెర్షన్‌లోకి మార్చాం. అందరూ చూసి ఎంజాయ్ చేయాలనే తపనతోనే ఓటీటీలో విడుదల చేయాలని అనుకుంటున్నాం. ఇప్పుడు గొప్ప టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. సినిమాలను 4కే లోకి ఎలా మార్చాలో అర్థమైంది. ఏఐ వచ్చిన తర్వాత ప్రతి పని సులభమైంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లో మంచి సాంకేతికత అందుబాటులో ఉందని చెప్పారు. ఏయన్నార్ అలనాటి అనేక అపూర్వ సినిమాలను 4కే వెర్షన్‌లోకి మార్చాలంటే నెగెటివ్స్ లేవని చెప్పారు. అధునాతన సాంకేతిక హంగులతో ఏయన్నార్ పాత చిత్రాలను మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ఉన్నా.. రైట్స్, నెగెటివ్స్ లేకపోవడంతో సాధ్యం కావట్లేదని నాగార్జున తెలిపారు. తన 100వ చిత్రం నుంచి కూడా త్వరలోనే అప్‌డేట్స్ వస్తాయని తెలిపారు. అలాగే అఖిల్ తదుపరి చిత్రం 'లెనిన్' పనులు శరవేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు.

## అప్పులు తీర్చిన ఆపద్బాంధవుడు శ్రీవిష్ణు

### దర్శకుడు వేణు వుడుగుల ఎమోషన్



తెలంగాణ నేపథ్యంలో వాస్తవిక అంశాలతో కూడిన సినిమాలు తీసే దర్శకుడిగా పేరు తెచ్చుకున్న వారిలలో వేణు వుడుగుల ఒకరు. నీది నాది ఒకే కథ(2018), విరాట పర్వం ఇలా తీసింది రెండు చిత్రాలే అయిన మంచి దర్శకుడిగా స్థానాన్ని నిలుపుకున్నాడు. తాజాగా అతడి నిర్మాణంలో వచ్చిన చిత్రం రాజు వెడ్స్ రాంబాయి. రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం సూపర్‌హిట్‌ను అందుకుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా వేణు ఉడుగుల మాట్లాడుతూ.. తన మొదటి సినిమా హీరో శ్రీవిష్ణు చేసిన సహాయాన్ని గుర్తు చేసుకుని ఇటీవల భావోద్వేగానికి లోనయ్యారు. శ్రీవిష్ణు కథానాయకుడిగా వేణు దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'నీది నాది ఒకే కథ' (2018). ఈ సినిమా సమయంలో తన ఆర్థిక ఇబ్బందుల గురించి వేణు తాజాగా మాట్లాడుతూ.. నా మొదటి సినిమా ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు, నేను కొన్ని తీవ్రమైన ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నాను. అప్పులు చాలా ఉండేవి. ఒకరోజు నన్ను శ్రీవిష్ణు చూసి ఎందుకు మీరు ఇలా ఉంటారు ఎప్పుడు ఏదో బాధతో అని అడిగాడు. ఏమైన అప్పులు ఉన్నాయా అంటూ తెలుసుకున్నాడు. నేను కూడా చిన్న చిన్నవే అంటూ చెప్పాను. దీంతో నా పరిస్థితి తెలుసుకున్న శ్రీ విష్ణు ఆ మరుసటిరోజే నాకున్న అప్పులన్నీ తీర్చేశాడు. ఆయనకు ఏం అవసరం ఇది చేయడానికి.. అయిన కూడా చేశాడు. ఆరోజు శ్రీవిష్ణు చేసిన సహాయాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన నా సినిమాకు కేవలం హీరో మాత్రమే కాదు, నా కష్టకాలంలో నాకు అండగా నిలబడిన ఒక దైవంగా భావిస్తాను అంటూ వేణు చెప్పుకోచ్చాడు.

## అనుకోకుండా వచ్చిన ఆఫర్.. నా జీవితాన్నే మార్చేసింది: కృతి శెట్టి

**-యాడ్ ఆడిషన్ కోసం వెళ్లి హీరోయిన్‌గా ఛాన్స్ కొట్టేసిన కృతి శెట్టి**

**-'ఉప్పెన'తో ఓవర్‌నైట్ స్టార్‌డమ్ సాధించిన బ్యూటీ**

**-ఆ తర్వాత వరుస ఫ్లాపులతో కెరీర్‌లో వెనకడుగు**

**-ప్రస్తుతం రెండు తమిళ చిత్రాలతో బిజీగా ఉన్న నటి**



'ఉప్పెన' చిత్రంతో తొలి సినిమాకే ఓవర్‌నైట్ స్టార్‌గా మారిన నటి కృతి శెట్టి, తాను సినీ రంగంలోకి అనుకోకుండా ఎలా అడుగుపెట్టిందీ ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఒకప్పుడు వరుస ఆఫర్లతో దూసుకెల్లిన ఆమె, ప్రస్తుతం ఫ్లాపులతో సతమతమవుతూ తమిళ చిత్రాలపై దృష్టి సారించారు. తన కెరీర్ ఆరంభం గురించి కృతి మాట్లాడుతూ... "నేనొక కమర్షియల్ యాడ్ ఆడిషన్ కోసం స్టూడియోకి వెళ్లాను. ఆడిషన్ తర్వాత నన్ను తీసుకెళ్లడానికి నాన్న రావాల్సి ఉండగా, ఆయనకు కాస్త ఆలస్యమైంది. ఆ ఖాళీ సమయంలో పక్కనే ఉన్న మరో స్టూడియోలోకి వెళ్లాను. అక్కడ ఒక సినిమా ఆడిషన్స్ జరుగుతున్నాయి. నన్ను చూసిన యూనిట్ సభ్యులు సినిమాల్లో నటిస్తావా? అని అడిగారు. ఏం చెప్పాలో తెలియక మా అమ్మ నంబర్ ఇచ్చి వచ్చేశాను. వాళ్లు అమ్మకు ఫోన్ చేసి ఆడిషన్‌కు పిలిచారు. అలా అనుకోకుండా నాకు 'ఉప్పెన' సినిమాలో హీరోయిన్‌గా అవకాశం వచ్చింది. అంతా ఓ కలలా జరిగిపోయింది" అని వివరించారు. 'ఉప్పెన' బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత కృతి శెట్టికి అవకాశాలు వెల్లువెత్తాయి. నానితో 'శ్యామ్ సింగ రాయ్', నాగచైతన్యతో 'బంగార్రాజు' చిత్రాలు



పర్వాలేదనిపించినా, ఆ తర్వాత వచ్చిన 'ది వారియర్', 'మాచర్ల నియోజకవర్గం', 'కస్టడీ', 'మనమే' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా పడ్డాయి. దీంతో ఆమె కెరీర్ గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. ప్రస్తుతం కొంత గ్యాప్ తీసుకున్న కృతి, కోలీవుడ్‌లో రెండు ప్రాజెక్టులతో బిజీగా ఉంది. 'వా వాతియార్', 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అనే చిత్రాల్లో నటిస్తోంది. ఈ సినిమాలపై తమిళ పరిశ్రమలో మంచి అంచనాలున్నాయి. ఈ చిత్రాలతోనైనా కృతి శెట్టి తిరిగి విజయాల బాట పడుతుందేమోనని ఆమె అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## బోర్డర్ దాటాలంటే మాత్రం నో అనేస్తా!

అందాల రాశీఖన్నా టాలీవుడ్, కోలీవుడ్ ప్రయాణం ఎలా సాగిందన్నది చెప్పాల్సిన పనిలేదు. రాశీఖన్నాకి వచ్చినవన్నీ అవకాశాలు మరే నటికి రాలేదు. జయాపజయాలతో సంబంధం లేకుండా రెండు భాషల్లోనూ అవకాశాలు అందుకుంది. మీడియం హీరోలకు పర్ఫెక్ట్ జోడీగా సెట్ అయింది. అందం, అభినయం అనే అర్హతలు మాత్రమే అమ్మడికి అవకాశాలు కల్పించాయి. నటిగా మాత్రం ఏ సినిమాలోనూ తనదైన ముద్ర వేసింది లేదు. మరి వాటి ఫలితాల సంగతేంటి? అంటే పని చేయడం వరకే తప్ప ఫలితం మాత్రం ఆశించొద్దు అన్నట్లే సాగింది. అయితే ఇవన్నీ కమర్శియల్ చిత్రాలు మాత్రమే. నటనకు ఆస్కారం ఉన్నవి కొన్ని చిత్రాలే. కానీ వాటిలోనూ తన మార్క్ వేయలేకపోయింది. అయితే ఈ వాస్తవాన్ని రాశీఖన్నా చాలా ఆలస్యంగా గమనించింది. తనలో రియలైజేషన్ ఇప్పుడు మొదలైంది. ఈ నేపథ్యంలో తదుపరి సినిమాల విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటానంటోంది. దక్షిణాదికి భిన్నంగా బాలీవుడ్ లో కెరీర్ బిల్డ్ చేసుకుంటానంది. కేవలం నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు తప్ప? కమర్శియల్ పాత్రలు పోషించనుంది. ఈ విషయంలో ఎంత మాత్రం రాజీ పడనంటోంది. కథా బలమున్న చిత్రాలతోనే తనని తాను ప్రూవ్ చేసుకోగలనంటోంది. ఈ క్రమంలో వెండి తెరపై బోర్డర్ దాటి నటించాల్సి వస్తే మాత్రం నో చెబుతానంది. సీన్ డిమాండ్ చేసిందని హద్దులు దాటి నటించాలనే ప్రపోజల్ వస్తే గనుక అలాంటి అవకాశాలు తనకు వద్దని నిర్మొహమాటంగా చెప్పేస్తానంది. నటిగా తాను మరీ అంతగా దిగజారి పని చేయాల్సిన అవసరం లేదంది. ప్రతీ నటికి ఓ కంపర్ట్ జోన్ ఉంటుందని, ఈ విషయంలో ఎవర్నీ జడ్జ్ చేయకూడదన్నది తన అభిప్రాయంగా చెప్పుకొచ్చింది. %-%మద్రాస్ కేఫ్%-% అనే హిందీ చిత్రంతో బాలీవుడ్ లో పరిచయమైన రాశీఖన్నా అక్కడ కొనసాగలేదు. సౌత్ సినిమాలపై ఆసక్తితో ఇక్కడే పని చేసింది. ఆ తర్వాత మళ్లీ యోధ తో బాలీవుడ్ లో రీలాంచ్ అయింది. ది సబర్మతి రిపోర్ట్ 120 బహదూర్ లాంటి చిత్రాల్లో నటించింది. ఈ రెండు సినిమాల్లో అమ్మడి పాత్రకు మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం హిందీలో %-%బ్రిడ్జ్%-, -%తాల్కోన్ మెయిన్ ఏక్%-% చిత్రాల్లో నటిస్తోంది. అలాగే కొన్నికొత్త కథలు కూడా విందని..వాటికి త్వరలోనే సైన్ చేస్తుందని సమాచారం. తెలుగులో పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తోన్న ఉస్తాద్ భగత్ సింగ్ లో నటిస్తోంది. అమ్మడి రీసెంట్ రిలీజ్ మరో తెలుగు సినిమా తెలుసు కదా ఆశించిన ఫలితాలు సాధించలేదు.

